TIMES OF VARTHA (24-04-24)f_times of varha main (13-2).qxd 4/25/2024 6:14 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | గురువారం, 25 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 285 | పేజీలు 08 | వెల : 6/-

మోసపూరిత హామీలతో

గద్దెనెక్కిన కాంగ్రెస్..

6లో..

కేసీఆర్ భయపడతడా?

- 12 లోక్‌సభ సీట్లు ఇవ్వండి.. ప్రభుత్వం మెడలు వంచుతాం
- హామీలన్నీ అమలు చేసేదాకా సర్కారును వెంటాడుతాం..: కేసీఆర్
- మిర్యాలగూడ, సూర్యాపేట రోడ్ షోలలో మాజీ సీఎం ప్రసంగం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో 225 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గురుకులాల్లో తిండి సరిగా పెట్టడం లేదు. 135 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై.. నలుగురు ఐదుగురు చనిపోయారు. దానిపై ప్రశ్నిస్తే తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లే లేకుండా చేస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. జైల్లో వేస్తామంటున్నారు. కేసీఆర్ భయపడతాడా? అలా భయపడితే తెలంగాణ వచ్చేదా? పేగులు తీసి మెడలేసుకుంటం, గుడ్లు తీసి గోలీలాడుతం, పండబెట్టి తొక్కుతం అంటూ సీఎం మాట్లాడుతున్నారు. కేసీఆర్ చెడ్డీ ఊడబీకుతామంటున్నారు. నా చెడ్డీతో ఏం చేసుకుంటారు? ఒక మాజీ సీఎంను టార్గెట్ చేసే విధానం ఇదేనా? 15 ఏళ్లు పోరాటం చేసి తెలంగాణ తెచ్చిన వ్యక్తిని పట్టుకొని ఇలా మాట్లాడుతారా? ప్రజలు ఆలోచించాలి"

రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలన్నా.. ప్రభుత్వం హామీలను అమలు చేయాలన్నా.. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 10 నుంచి 12 సీట్లు ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. బోగస్ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. హామీలన్నీ ఎగబెట్టిందని మండిపడ్డారు. ఇప్పుడు మళ్లీ లోక్‌సభ ఎన్నికల కోసం ప్రజలకు ముందుకు వచ్చి ఒట్లు వేస్తూ మోసం చేయాలని చూస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ వచ్చాక రైతు బంధులో దగా చేస్తోందని.. రైతుబీమా ఉంటుందో లేదో తెలియని పరిస్థితి తెచ్చారని మండిపడ్డారు. కరెంటు సరిగా రావడం లేదని, నీళ్లు అందడం లేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే.. భూమి, ఆకాశం ఒక్కటయ్యేలా ప్రజల తరఫున కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తామని ప్రకటించారు.

మిగతా 8లో..

కాళేశ్వరంపై చర్చకు రా..

కేసీఆర్‌కు రేవంత్ సవాల్.. హన్మకొండ కాంగ్రెస్ జనజాతర సభల్లో సీఎం రేవంత్‌రెడ్డి

- 'కడియం' నిజాయితీని చూసి పార్టీలో చేర్చుకున్నం..
- ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతాం..
- మతం పేరిట రెచ్చగొట్టేటోళ్లకు గుణపాఠం చెప్పాలి

టైమ్స్ఆఫ్ వార్త - వరంగల్ జిల్లా ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్టు అద్భుతమైతే చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ మందేసి గీశాడో.. మందు దిగాక గీశాడోగానీ అది కూలిపోయిందన్నారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ నిన్న నాలుగు గంటలు టీవీ స్టూడియోలో కూర్చున్నారని, సిగ్గుండాలన్నారు. "నీవు కట్టిన మేడిగడ్డ మేడిపండైంది, సుందిళ్ల సున్నమైంది.. కాంగ్రెస్ కట్టిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు చూడండి ఎలా వున్నాయో" అని అన్నారు. రామప్పలోని శివుడి సాక్షిగా, వరంగల్ వేయిస్తంభాల గుడి సాక్షిగా, మేడారం సమ్మక్క సారలమ్మ సాక్షిగా పంద్రాగస్టులోపు రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతాం.. రాజీనామా చేయడానికి పత్రాన్ని జేబులో పెట్టుకోవాలి.. కేసీఆర్ మాదిరిగా మాట తప్పొద్దు.." అని మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. ఆనాడు పెట్రోల్ పోసుకున్న తనకు అగ్గిపెట్టె దొరకలేదని చెప్పినట్టు కాదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం అద్భుతమైతే చర్చకు రావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. బీజేపీ నేతలకు మతపిచ్చి పట్టిందన్నారు. దేవుడు గుడిలో వుండాలె, భక్తి గుండెల్లో వుండాలె.. మతం పేరిట రెచ్చగొట్టేటోళ్లకు గుణపాఠం చెప్పాలన్నారు. బుధవారం హన్మకొండ జిల్లాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్,జనజాతర సభల్లో సీఎం పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోడీ ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలిసాతనన్నారు.. నేను పార్లమెంటులో ప్రశ్నిస్తే 7 లక్షల ఉద్యోగాలిచ్చినట్టు చెప్పిండ్రు. విదేశాల్లో నల్లధనముంది, దాన్ని తెచ్చి ప్రతి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానన్నడు.. వరంగల్లోళ్లకు ఎవరి ఖాతాలోనన్న రూ.15 లక్షలు పడ్డయా ?" అని వరంగల్ సభలో సీఎం ప్రశ్నించారు. లేదు.. లేదంటూ సభికులు సమాధానమిచ్చారు. నల్ల చట్టాలు తెచ్చి రైతులను అదానీకి తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తే ఢిల్లీ సరిహద్దుల్లో రైతులంతా పెద్దఎత్తున ఉద్యమిస్తే జాతికి మోడీ క్షమాపణ చెప్పాల్సి వచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన చట్టంలో కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఖమ్మానికి బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ మంజూరు చేస్తే మోడీ వచ్చాక అమలు చేయలేదన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని మహారాష్ట్ర లాతూరుకు తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్లలో ఏమీ చేయలేని

మిగతా 8లో..

ఇల్లందలో ఘోర రోడ్డు ప్రమాదం..

7లో..

ఎదురెదురుగా బస్సు, బైక్ ఢీ..
అక్కడికక్కడే ముగ్గురు మృతి..
చికిత్స పొందుతూ
మరో యువకుడు మృతి

సిఎం సవాల్‌కు నేను సిద్ధం

సిద్దిపేట ఎంఎల్ఎ హరీష్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిది తొండి రాజకీయమని, ఆయన చేసిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని సిద్దిపేట ఎంఎల్ఎ హరీష్ రావు స్పష్టం చేశారు. సంగారెడ్డిలో బుధవారం బిఆర్ఎస్ జహీరాబా అభ్యర్థి గాలి అనిల్ కుమార్ నామినేషన్ కా ర్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ఆగస్టు 15 లోపు ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసి, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే నా ఎంఎల్ఎ పదవికి రాజీనామా చేస్తా.. మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయను..నాకు పదవులు ముఖ్యం కాదు' అని అన్నారు. 'రైతు రుణమాఫీ, ఇచ్చిన హామీలు చేయకపోతే నువ్వు.. సిఎం పదవికి రాజీనామా చేస్తావా? శుక్రవారం అమరుల స్థూపం వద్దకు చర్చకు సిద్ధమా? చర్చకు సిఎం రేవంత్ కూడా రావాలి' అని ప్రతి సవాల్ చేశారు. 'కాంగ్రెస్ అమలు చేయాల్సిన 8 ప్రధాన హామీలను అమలు చేస్తే నేను రాజీనామా చేస్తా.. అమలు చేయకుంటే రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి.. ఆగస్టు 14 అర్ధరాత్రి వరకు మీకు గడువు' అని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ డిసెంబర్ 9 నాడే చేస్తామన్నారు.ఇంకా చేయలేదని, కనీసం దానికి సంబంధించిన విధివిధానాలు కూడా తయారు చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు మళ్లీ కొత్త డేట్ పెడుతున్నారని, డిసెంబర్ 9 నాడు రుణమాఫీ చేయనందు రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

అమ్మాయిలదే హవా..

- ఇంటర్ ఫలితాల్లో వారిదే పైచేయి
- ఫస్టియర్‌లో 60.01 శాతం, సెకండియర్‌లో 64.19 శాతం ఉత్తీర్ణత
- మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ.. 2 వరకు ఫీజు చెల్లింపునకు అవకాశం
- ప్రథమ సంవత్సరంలో రంగారెడ్డి, ద్వితీయ సంవత్సరంలో ములుగు అగ్రస్థానం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక ఫలితాలను బుధవారం హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డులో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా విడుదల చేశారు. ఈ ఫలితాల్లో అమ్మాయిలే హవా కొనసాగించారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలోనూ వారే పైచేయి సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4,78,723 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 2,87,261 (60.01 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 2,41,682 మంది అమ్మాయిలు పరీక్షలకు హాజరుకాగా, 1,65,190 (68.35 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. 2,37,041 మంది అబ్బాయిలు

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 25-04-2024

బుధవారం రోజు 18 నామినేషన్ల దాఖలు

మొత్తం 33 మంది అభ్యర్థులు, 62 నామినేషన్లు నమోదు

వివరాలు వెల్లడించిన రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి బుధవారం 18 (పద్దెనిమిది) నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ నాల్గవ సెట్ నామినేషన్, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా (బీజేపీ) అరవింద్ ధర్మపురి మూడవ సెట్ నామినేషన్, కాంగ్రెస్ అభ్యర్థిగా టి. జీవన్ రెడ్డి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారని అన్నారు. స్వతంత్ర అభ్యర్థి ఆరె రాజేందర్ మూడవ సెట్ నామినేషన్ వేశారని, జి. సాయికృష్ణ మూర్తి యుగ తులసి పార్టీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని వివరించారు. అలాగే స్వతంత్ర అభ్యర్థులుగా కొండూరు గంగాధర్, పోతు నవీన్, దేశబోయిన లక్ష్మీనారాయణ, చెంచుల అశోక్, ఇండియా ప్రజా బంధు పార్టీ అభ్యర్థిగా మొగిలి రాజ్ కుమార్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా పానుగంటి రజిత వాణి, ప్రజాసేన పార్టీ అభ్యర్థిగా పోతు నాగార్జున్ ఒక సెట్ చొప్పున, స్వతంత్ర అభ్యర్థిగా ముత్యం రఘు రెండు సెట్ల నామినేషన్లు సమర్పించారని తెలిపారు. ఆలిండియా నేషనల్ పార్టీ అభ్యర్థిగా ఎం. డీ. షాహెద్ ఖాన్ రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేశారని వివరించారు. కాగా నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఇప్పటివరకు 33 మంది అభ్యర్థులు మొత్తం 62 నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.

ఉత్తీర్ణతలో బాలికలదే పై చేయి

ఇంటర్మీడియట్ లో నిజామాబాద్ జిల్లా 60 శాతం ఉత్తీర్ణత

సెకండ్ ఇయర్ లో 13, 988 పంది హాజరు కాగా 8, 338 మంది ఉత్తీర్ణులయ్యారు

బాలికల్లో 67 శాతం, బాలుర విభాగంలో 50 శాతం ఉత్తీర్ణత

ఒకేషనల్ కోర్సులో 1, 999 మంది హాజరు 1, 049 మంది ఉత్తీర్ణతతో 52 శాతం ఫలితాలు

ఇందులో 80 శాతం బాలికలు, 38 శాతం బాలురు ఉత్తీర్ణత

ఫస్ట్ ఇయర్ జనరల్ లో 14, 974 మంది హాజరు కాగా 7, 479 మంది ఉత్తీర్ణతో 50 శాతం నమోదు

గత విద్యా సంవత్సరం, ఈ సంవత్సరం 60 శాతం ఉత్తీర్ణత

వివరాలు వెల్లడించిన జిల్లా ఇంటర్ విద్య అధికారి రవి కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

ఇంటర్మీడియట్ 2023- 24 విద్యా సంవత్సరానికి మార్చిలో నిర్వహించిన వార్షిక పరీక్షల ఫలితాలను ఇంటర్ బోర్డు బుధవారం ప్రకటించింది. ఈ ఫలితాలను నిజామాబాద్ జిల్లాలో సెకండ్ ఇయర్ లో 60 శాతం ఉత్తీర్ణత సాధించగా ఇందులో బాలికలు ఉత్తీర్ణతలో పై చేయి సాధించారని జిల్లా ఇంటర్ విద్యార్థి అధికారి రవి కుమార్ తెలిపారు. సెకండ్ ఇయర్ పరీక్షకు ఈ సంవత్సరంలో మొత్తం 13,988 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 8, 338 మంది ఉత్తీర్ణులయ్యారని తెలియజేశారు. వీరిలో బాలికలు 7, 671 మంది విద్యార్థినిలు పరీక్షలకు హాజరుకాగా 5,183 మంది ఉత్తీర్ణత సాధించి 67 శాతం మంది పాసయ్యారు. అలాగే బాలురు 6, 317 మంది పరీక్షలకు హాజరు కాగా 3,152 మంది ఉత్తీర్ణులై 50 శాతం ఉత్తీర్ణులు అయ్యారు.అలాగే ఒకేషనల్ లో రెండవ సంవత్సరం విద్యారులు మొత్తం 1, 999 మంది హాజరు కాగా 1, 049 మంది ఉత్తీర్ణులై 52 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 703 మంది విద్యార్థినిలు పరీక్షలకు హాజరుకాగా 559 మంది ఉత్తీర్ణులై 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలురు 1, 296 మంది పరీక్షలకు హాజరై 490 మంది ఉత్తీర్ణులై 38 శాతం ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా ఫస్ట్ ఇయర్ జనరల్ లో మొత్తం 14,974 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 7, 479 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 50 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బాలికలు 8, 076 మంది పరీక్షలకు హాజరు కాగా 4, 892 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 60.5 శాతం ఉత్తిర్ణత సాదించారు. బాలురు 6, 898 మంది పరీక్షలకు హాజరు కాగా 2,587 మంది ఉత్తీర్ణత సాధించి 37 మంది ఉత్తీర్ణులు అయ్యారు. అదేవిధంగా ఒకేషనల్ లో మొదటి సంవత్సరం మొత్తం 2, 400 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 1, 036 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 43 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా గత సంవత్సరం 2022-23 విద్యా సంవత్సరంలో రెండవ సంవత్సరం విద్యార్థులు 60 శాతం పాస్ కాగా ఈ సంవత్సరం కూడా 60 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా మొదటి సంవత్సరం 2022-23 విద్యా సంవత్సరంలో 51 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ఈ సంవత్సరం 50 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా అన్ని ఇంటర్ విద్యా అధికారి వికుమార్ వివరించారు.

బీజేపీ ఎంపీ అభ్యర్థి నామినేషన్ విజయవంతం చేయండి.

ఎన్నికల ఇంచార్జ్ పుప్పాల శివరాజ్.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల బీజేపీ శాఖ అధ్యక్షులు సురేష్ నాయక్ అద్వర్యంలో , బీజేపీ పార్టీ కార్యాలయం లో, సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల ఎన్నికల ఇంఛార్జ్ పుప్పాల శివరాజ్ మాట్లాడుతూ ,నేడు 25వ తేదీ గురువారం నిజామాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా రెండవ సారి నామినేషన్ వేస్తున్న ధర్మపురి అర్వింద్ నామినేషన్ ర్యాలీకి,మాక్లూర్ మండలం నుంచి రైతులు, వ్యాపారవేత్తలు, యువకులు, మహిళలు, బీజేపీ కార్యకర్తలు, నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లోబీజేపీ మండల కార్యదర్శి సంతోష్,మండల ప్రధానకార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, అధ్యక్షులు రాజశేఖర్, మాజీ సర్పంచ్ భోజన్న, దళిత మోర్చా అధ్యక్షులు రాజు, రవియాదవ్,ప్రణీత్,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల పరిశీలకులకు స్వాగతం పలికిన కలెక్టర్, సీ.పీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రానికి చేరుకున్న నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ ను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్ ఇతర జిల్లా అధికారులు బుధవారం ఉదయం నిజామాబాద్ రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో కలిసి పూల బొకేలు అందించి స్వాగతం పలికారు. నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్లతో కూడిన నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో లోక్ సభ ఎన్నికల నిర్వహణకై కొనసాగుతున్న ఏర్పాట్ల గురించి అబ్జర్వర్ కు కలెక్టర్ క్లుప్తంగా వివరించారు. జిల్లా ఎన్నికల యంత్రాంగం ఆధ్వర్యంలో చేపట్టిన చర్యల గురించి తెలియజేశారు. కలెక్టర్ వెంట జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్ తదితరులు ఉన్నారు

ఫిర్యాదులు, సూచనల కోసం పరిశీలకులను సంప్రదించవచ్చు

ఫిర్యాదు కోసం జనరల్ అబ్జర్వర్ 8985340522 నంబర్ కు తెలియజేయాలి

రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదులు, సూచనలు చేయవచ్చని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సాధారణ పరిశీలకులుగా ఎలిస్ వజ్ ఆర్, ఐ.ఏ.ఎస్ (2005 బ్యాచ్) వ్యవహరిస్తున్నారని తెలిపారు. నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఎన్నికల సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయదలచిన వారు జనరల్ అబ్జర్వర్ ను సెల్ నెంబర్ 8985340522 ద్వారా సంప్రదించవచ్చని, నిజామాబాద్ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి 11 గంటల మధ్యన నేరుగా కలిసి ఫిర్యాదులు, సూచనలు అందజేయవవచ్చని సూచించారు. అదేవిధంగా, వ్యయ పరిశీలకులుగా డీ.ఎం.నెమ్జీ, ఐ.ఆర్.ఎస్ (2015 బ్యాచ్) వ్యవహరిస్తున్నారని, సెల్ నెంబర్ 8985341588 ద్వారా అబ్జర్వర్ ను సంప్రదించవవచ్చని కలెక్టర్ సూచించారు. వ్యయ పరిశీలకులను నిజామాబాద్ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్యన నేరుగా కూడా కలిసి ఫిర్యాదులు, సూచనలు చేయవచ్చని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు అబ్జర్వర్లు పార్లమెంటు నియోజకవర్గంలో అందుబాటులో ఉండి ఎన్నికల సంబంధిత అంశాలను పరిశీలిస్తారని, సెలవు దినాలలో మినహాయించి మిగితా అన్ని రోజులలో నిర్ణీత సమయాలలో పరిశీలకులను సంప్రదించవచ్చని అన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఎంపీసీ గ్రూప్ సెకండ్ ఇయర్ లో మేఘన 913 మార్కులు, బీపీసీ సెకండ్ ఇయర్ మైమున తస్నీమ్ 943 మార్కులతో జనరల్ గ్రూపులో, వోకేషనల్ లో ఎం.ఎల్.టి.గ్రూపులో ఎం.శ్రీలేఖ 940 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు. బీపీసీ లో వైశాలి 904 మార్కులు సాధించింది. కళాశాల ఉత్తీర్ణతలో మొత్తం రెండవ సంవత్సరం 57 శాతం, మొదటి సంవత్సరం 31శాతం ఉత్తీర్ణుతులయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రధానోపాధ్యాయులు నిఖత్ కౌసర్ అభినందించారు. '

టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు.



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.

మాక్లూర్ని మండలానికి చెందిన బారాస ముఖ్య నాయకులు కార్యకర్తలు బుధవారం బారాసాను వీడి కాంగ్రెస్ తీర్థం పచ్చుకున్నారు. నిజామాబాద్ పట్టణ కేంద్రంలో, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ప్రస్తుత బోధన్ ఎమ్మెల్యే నివాసంలో, మాక్లూర్ మండలం అధ్యక్షులు రవి ప్రకాష్ , పంచాయతీరాజ్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ గౌడ్ , మాక్లూర్ ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వరరావు , మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కల్లెడ దేగ పోశెట్టి ఆధ్వర్యంలో,తెరాస పార్టీకి చెందిన ఆమ్రద్ ప్రస్తుత సొసైటీ చైర్మన్, ఐడిసిఎంఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, ,నిజాంబాద్ 2వ డివిజన్ కార్పొరేటర్ రాయ్ సింగ్, ఎంపీటీసీ సభ్యులు రాస పెంటయ్య , జలంధర్ , ముల్లంగి మహబూబ్ ,మాజీ సర్పంచ్ మదనపల్లి శంకర్ గౌడ్ , సొసైటీ వైస్ చైర్మన్ రంజిత్ ,మాజీ ఉప సర్పంచ్ మదనపల్లి మహేష్ గారు,మాజీ డిసిసిబి డైరెక్టర్ రవి, సొసైటీ డైరెక్టర్లు సురేష్ గారు, రవి గారు, ప్రభాకర్ గారు, వీరితోపాటు సుమారు 150 మంది తెరాస పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రివర్యులు ప్రస్తుత బోధన్ ఎమ్మెల్యే పొదుటూరి సుదర్శన్ రెడి ఆధ్వర్యములో .ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి తాటిపత్రి జీవన్ రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి ఆధ్వర్యములో చేరారు.కార్యక్రమములో విరరితోపాటు ఉర్దు అకాడమి ఛైర్మెన్ తాహెర్ బిన్ హందాన్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి,తదితరులు యున్నారు.

ప్రజలకు సేవ చేయడంలోనే ఆనందం దొరుకుతుంది

కాంగ్రెస్ నాయకులూ తుమ్మల రమేష్.

నూతన వధూవరులకు పుస్తె మట్టేలూ అందజేత.

టైప్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట

మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని చల్మేడ గ్రామానికి చెందిన వడ్ల శ్రీలత యాదగిరి-ల కూతురు శ్రుతి వివాహానికి బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల రమేష్ పుస్తె మట్టెలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు నిరంతరం సేవ చేస్తానని ఆయన తెలిపారు. పేదవారికి సహాయం చేయడంలో ఉన్న ఆనందం మరెందులో దొరకదన్నారు.గ్రామంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్ణాకర్ రెడ్డి, కాకి రాజయ్య,రాగుల బాబు,రెడ్డి యాదగిరి, సంగెపు శ్రీనివాస్, తుమ్మల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 25-04-2024

ఓటుతో చక్రం తిప్పనున్న యువత

అంతుచిక్కని ఓటరు నాడి

అయోమయంలో రాజకీయ పార్టీ అభ్యర్థులు.

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

యవత ఓట్లే.. కీలకం మెదక్ జిల్లాలో యువజనుల ఓట్లు కీలకం కానున్నాయి. అభ్యర్థుల భవితవ్యాన్ని యువ ఓటర్లు నిర్దేశించనున్నారు. కొత్తగా ఓటుహక్కు నమోదు చేసుకున్న వారి నుంచి మొదలుకొని 39 ఏండ్లలోపు ఉన్న వారిపై అన్నిపార్టీల అభ్యర్థులు ప్రత్యేక దృష్టిపెట్టారు.తెలంగాణలో ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల వేడి రాజుకున్న నేపథ్యంలో అన్ని పార్టీలు కూడా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయ్. ఇక కొన్ని పార్లమెంటు స్థానాలలో విజయాన్ని పార్టీలు ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయ్ అని చెప్పాలి.అయితే బిఆర్ఎస్ కంచుకోటగా పిలుచుకునే కెసిఆర్ సొంత జిల్లామెదక్ లో విజయం కోసం అన్ని పార్టీలు తీవ్రంగా కసరత్తులు చేస్తున్నాయి అని చెప్పాలి. ఇక ఇప్పటికే ఇక్కడ అభ్యర్థులను ప్రకటించడమే కాదు ఇక ముమ్మర ప్రచారం కూడా చేస్తూ ఓటరు మహాశయులను ఆకట్టుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తూ ఉన్నాయి అన్ని పార్టీలు. ఈ క్రమంలోనే హామీల వర్షం కురిపిస్తున్నాయి. అయితే ఇలా అభ్యర్థులు ప్రచార రంగంలో దూసుకుపోతూ ఎంతలా హామీలు కురిపిస్తున్న ఓటర్లు ఎటువైపు ఉన్నారు అనే విషయంపై మాత్రం ఇంకా అభ్యర్థులందరూ కూడా కన్ఫ్యూషన్ లోనే ఉన్నారూ అన్నది తెలుస్తుంది. ఎందుకంటే మెదక్ బిఆర్ఎస్ పార్టీకి కంచుకోట. కానీ ప్రస్తుతం గులాబీ పార్టీ నుంచి కీలక నేతలందరూ కూడా హస్తం గుడికి చేరుకుంటున్నారు. దీంతో ఆ పార్టీలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి ఇంకోవైపు ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. మరోవైపు తెలంగాణలో మోడీ మేనియా ఏ రేంజ్ లో కొనసాగుతుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.ఇలాంటి పరిస్థితుల మధ్య అటు మెదక్పార్లమెంట్ నియోజకవర్గం లో విజయం ఏ పార్టీని వరిస్తుంది అనే విషయంపై మాత్రం ప్రధాన పార్టీలలో ఆందోళన మొదలైంది. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది అభ్యర్థులకు ఓటరు నాడి అంతుచిక్కక ఆందోళన చెందుతున్నారు. ఇంకోవైపు ఎప్పటికప్పుడు రాజకీయ సమీకరణాలు మారిపోతూ ఉండటం కూడా ఓటర్లను సైతం కన్ఫ్యూజన్లో పడేస్తుంది. ఏ పార్టీ నాయకుడు ఏ పార్టీలోకి పోతారో తెలియని పరిస్థితి నెలకొనడంతో.. కార్యకర్తలు అందరూ కూడా అయోమయంలో పడిపోతున్నారు. ఇలా బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలకు మెదక్పార్లమెంట్ నియోజకవర్గం లో గెలుపు ఒక పెద్ద సవాల్ గానే మారిపోయింది అని చెప్పాలి.

మంగల్ పహాడ్ చెరువులో దూకి మహిళ ఆత్మహత్య...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని మంగల్ పహాడ్ గ్రామ చెరువులో అదే గ్రామానికి చెందిన చాకలి భూమవ్వ (65)అనే మహిళ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుదవారం వెలుగు చూసింది. చాకలి బుమవ్వ గత కొద్దిరోజులుగా ఆరోగ్యం సరిగా లేకపోవడంతో బుధవారం గ్రామ సమీపంలోని చెరువులో ఆత్మహత్య చేసుకున్నట్లు చాకలి భూమవ్వ కొడుకు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.కొడుకు ఫిర్యాదు మేరకు ఎడపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని చెరువులో నుండి తీసి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ లు తెలిపారు.

మాజీ ఎంపీపీ నారపోగుకు దయాకర్ రెడ్డి నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు దశదిన కర్మకు బుధవారం తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా కూసుమంచి, ఖమ్మం రూరల్, ఖమ్మం అర్బన్, ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాల్లో జరిగిన వివాహాది శుభకార్యక్రమాలకు హాజరయ్యారు.

మెదక్ జిల్లాలో రైలు ఢీ కొని యువతీ మృత్తి

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి, నార్సింగ్

ప్రమాదవాశాత్తు రైలు ఢీకొని యువతి మృతిచెందిన సంఘటన మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది. మెదక్ జిల్లా నార్సింగ్ మండలంలోని శేరిపల్లి గ్రామానికి చెందిన పంబల్ల రమ్య (18) మధ్యాహ్నం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి వస్తున్న క్రమంలో కామారెడ్డి వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న గూడ్స్ రైలు ఢీకొని రమ్య అక్కడికక్కడే మృతి చెందింది.విషయం తెలుసుకున్న కామారెడ్డి రైల్వే ఎస్ఐ తావు నాయక్ ఘటనా స్థలం చేరుకొని పంచనామ నిర్వహిం చారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కామారెడ్డి ఏరియా హాస్పిటల్కు తరలించారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాన్సువాడ ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణం లోని ఆక్ఫార్డ్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ పాల్గొన్నారు.పాఠశాల విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరం ప్రగతి పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్ఫార్డ్ పాఠశాల పట్టణం లో విద్యాబోధన తో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహించడం ప్రత్యేకత అని తెలిపారు.పాఠశాల యాజమాన్యం 25 సంవత్సరాలుగా పట్టణం లో పాఠశాల నిర్వహణ లో ప్రత్యేకత చాటుకుందని అన్నారు.పాఠశాల

ప్రధానోపాధ్యాయులు లావణ్య నరేష్ మాట్లాడుతూ వచ్చే విద్యసంవత్సరం మరింత మెరుగైన విద్యానైపుణ్యాలను పెంపొందిస్తామని అన్నారు.ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తో విద్యార్థులలో గుణాత్మక మార్పులను తీసుకువచ్చేందుకు మరింత కృషి చేస్తామని అన్నారు.

బి ఆర్ ఎస్ పార్టీకి ఒక ఎంపీ సీటు కూడా రాదు

సంచలన వ్యాఖ్యలు చేసిన రఘునందన్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

రాబోయే లోక్సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒక్కటంటే ఒక్కసీటు కూడా రాదని మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్పై ఆయన ఘాటు విమర్శలు చేశారు. ఎన్నికల తరువాత బీఆర్ఎస్ పార్టీ మనగడే ప్రశ్నార్థకం అవుతోందని అన్నారు. పదేళ్లు సీఎంగా ఉన్న నాడు.. అకాల వర్షాలతో పంటలను కోల్పోయిన రైతులను పరమర్శించిన సందర్భం ఉందా అని ప్రశ్నించారు.ఎన్నికలు రాగానే కొత్తగా దొరకు రైతులు గుర్తొచ్చి బస్సు యాత్రకు బయలుదేరాడంటూ ఎద్దేవా చేశారు. ఏ సర్వే చూసినా.. బీజేపీకి మాత్రమే ఎక్కవ సీట్లు వస్తాయంటూ రిపోర్టు వస్తున్నాయని తెలిపారు. రాబోయే లోక్సభ ఎన్నికల్లో సున్నా సీట్లు ఖాయమని, ఆ విషయం చెబితే ఇప్పుడు పార్టీలో ఉన్న కార్యకర్తలు మిగలరంటూ సెటైర్లు వేశారు. 14 ఏళ్ల తరువాల ఓ ఛానల్కు కేసీఆర్ వచ్చి మాట్లాడితే.. ప్రజలకు ఆయన మాటలను నమ్మే స్థితిలో లేరని రఘునందన్ స్పష్టం చేశారు.

అక్రమ సంబంధం అనుమానంతో. మెదక్ లో టీచర్ హత్య. ఆత్మహత్య చేసుకున్న వివాహిత

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా చేగుంట మండలం మాసాయిపేట లో కొద్ది రోజుల కిందట జరిగిన మిస్సింగ్ కేస్ ను చేదించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాల ప్రకారం భార్యతో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో పక్కింటిలో ఉంటున్న టీచర్ ను టైలర్ గా పనిచేస్తున్న వ్యక్తి కొట్టి చంపేశాడు.ఆ విషయం ఎవరికి తెలియకుండా, శవాన్ని మెదక్ జిల్లాలోని చేగుంట నుండి కారులో తీసుకెళ్లి హైదరాబాద్ లో ప్రగతినగర్ చెరువులో పడేశారు.తండ్రి కనిపించక పోవడంతో టీచర్ కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, దర్యాప్తు ప్రారంభించిన చేగుంట పోలీసులు సుమారు నెలరోజుల పరిశోధన తర్వాత మిస్సింగ్ కేసును చేధించారు. టీచర్ పక్కింట్లో ఉండే వ్యక్తే ఈ హత్యచేశాడని గుర్తించారుమెదక్ జిల్లాలోని మాసాయిపేటలో హిందీ పండిట్గా పనిచేస్తున్న మోతుకూరి నాగరాజు (53), గత కొంత కాలంగా చేగుంటలో టైలర్గా పని చేస్తున్నవంగ సత్యనారాయణ అలియాస్ సతీష్ పక్కింటిలోని పెంట్ హౌస్లో నివాసం ఉంటున్నాడు.నిజామాబాద్ నివాసి అయినా నాగరాజు, గత కొంతకాలంగా వేర్వేరు కారణాలతో భార్యకు దూరంగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో నాగరాజు సతీష్ భార్య వంగ స్వాతి (35) తో సన్నిహితంగా ఉంటున్నాడు. అది గమనించిన సతీష్ వారి ప్రవర్తన పై అనుమానం పెంచుకున్నాడు. తన భార్య తనతో సరిగ్గా ఉండాలంటే, నాగరాజుని ఎలానైనా అడ్డు తొలగించుకోవాలని నిర్ణయం తీసుకున్నాడు.బావమరిది సహాయం కోరిన సతీష్ఈ విషయాన్ని తన భార్య తమ్ముడు, బావమరిది అయిన వర్కాల మల్లేష్ తో పంచుకున్నాడు. తాను కూడా హ□త్యకు సహకరిస్తాని హామీ ఇవ్వటంతో పాటు తన స్నేహితుడైన జిల్లా సునీల్ గౌడ్ సహాయం కూడా తీసుకుందామని చెప్పాడు.ఈ ఏడాది మార్చి 28న నిందితులు నాగరాజుని తన ఇంట్లోనే కొట్టి చంపి, ఆ మరుసటి రోజు అద్దెకారులో తీసుకెళ్లి ప్రగతి నగర్ లోని చెరువులో పడేశారు. ఉన్నట్టుండి నాగరాజు కనిపించక పోవడంతో నాగరాజు కుమారుడు వంశీ ఏప్రిల్ 1న చేగుంట పోలీసులకు ఫిర్యాదు చేసారు.ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు నాగరాజు పక్కింట్లో ఉన్న సతీష్పై అనుమానంతో ఏప్రిల్ 21న పోలీస్ స్టేషన్ పిలిపించారు.ఈ విషయం తెలిసిన స్వాతి తీవ్ర ఒత్తిడిలో గత ఆదివారం తన ఇంటిలోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.ఆ మరుసటిరోజే పోలీసులు ప్రగతి నగర్ లోని చెరువు నుండి కుళ్లిపోయిన స్థితిలో ఉన్న నాగరాజు శవాన్ని వెలికితీశారు. పోస్టుమార్టమ్ పూర్తిచేసిన తర్వాత, సతీష్, మల్లేష్, సునీల్ గౌడ్, ముగ్గురు నిందితులని పోలీసులు అదుపులోకి తీసుకొని మంగళవారం రోజు మెదక్ కోర్టులో ప్రవేశపెట్టారు.మెదక్ జిల్లా జడ్జి నిందితులను ముగ్గురిని కూడా రిమాండ్ కు తరలించారు. తల్లి ఆత్మహత్య చేసుకోవడం, తండ్రి జైలుకు వెళ్లడంతో సతీష్, స్వాతి పిల్లలిద్దరూ అనాథలయ్యారు. ఎంతో క్లిష్టమైన కేసుని త్వరగా ఛేదించినందుకు, మెదక్ ఎస్పీ బాలస్వామి రామాయంపేట ఇన్స్పెక్టర్ బి వెంకటేశం, చేగుంట సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ బాలరాజు సిబ్బందిని అభినందించారు.

మేడే వేడుకలను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి కార్మిక వర్గం ప్రపంచ కార్మిక దినోత్సవానం సందర్భంగా మే 1న నిర్వహించు మేడే వేడుకలకు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్ పిలుపునిచ్చారు. సింగరేణి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం 138వ మేడే పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆనాడు కార్మిక హక్కుల కోసం, పని గంటల కోసం అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మిక వర్గం మొక్కవోని ధైర్యంతో పోరాటం చేస్తున్నప్పుడు అక్కడి పాలక ప్రభుత్వాలు కార్మిక వర్గంపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి వేలాది మంది కార్మికులు ప్రాణాలు బలికొందని, వారి స్ఫూర్తితో దేశంలో సైతం పరిశ్రమల్లో, కారా□నాల్లో 12 గంటల పని దినాలు నుండి 8 గంటల పని దినాలు సాధించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఈనాటి పాలక ప్రభుత్వాలైనా బిజెపి మతోన్మాద పార్టీలు ప్రభుత్వ పరిశ్రమలను ఒక్కొక్కటిగా నిర్వీర్యం చేస్తూ, శరవేగంగా ప్రైవేటీకరణ చేస్తూ, అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులను ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెట్టడాన్ని నిరసిస్తూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేసిన పాలక ప్రభుత్వాలకు కనువిప్పు కలగలేదని ఆరోపించారు.అదే విధంగా 44 కార్మిక చట్టాలు నాలుగు కోడ్ లుగా ఏర్పాటు చేయడానికి కార్మిక సంఘాలుగా వ్యతిరేకిస్తున్నప్పటికీ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్ల చట్టాలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తూనే ఉందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలంటే జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించి, కార్మిక వర్గ శ్రేయస్సును కోరే ప్రభుత్వాలను ఎన్నుకోవాలని పిలిపించారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ యూనియన్ పిట్ కార్యదర్శి సిహెచ్పి శర్మ, ఏరియా నాయకులు కంది శ్రీనివాస్, పెద్దపల్లి బానయ్య, ఆంటోని దినేష్, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కే ఓదెలు, నాయకులు పారిపెల్లి రాజేశం, మస్క భూమయ్య, ఈ రాజమౌళి, ఈర్ల సర్జన్, బైరి పోషాలు, పొన్నం శ్రీనివాస్, ఈ రాజేశ్వరరావు, కొండు వెంకటేశ్వర్లు, కన్నెబోయిన రాజయ్య, రామంచ సారయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాలు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం నందిగామ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు కళాబృందం పాటల రూపంలో ఓటర్లను చైతన్యవంతులను చేస్తూ పాటల రూపంలో ప్రజలను చైతన్యవంతులను చేశారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొని సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలని అవగాహన కల్పించారు.

మెదక్ జిల్లాలో నామినేషన్ల సంఖ్య 12 ధాఖలూ

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా బుధవారం 12 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.అభ్యర్థులు, పి., వెంకట్రాంరెడ్డి,ఏ. లక్ష్మణ్, ఊరెళ్ళి ఎల్లయ్య, కమ్మరి లక్ష్మీనారాయణ, చిక్కులపల్లి నవీన్, ఉట్ల రమేష్,నీలం మధు, జి. ప్రదీప్ కుమార్, ఏటీ. ఆంజనేయులు, ధర్మారం నరహరి, అనిల్ మొగిలి, దాసరి భానుచందర్, లూ నామినేషన్ దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ తెలిపారు.

ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చలి కేంద్రం ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడబీ

బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ హనుమాన్ జయంతి శోభయాత్రలో పాల్గొన్న భక్తుల కోసం ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వాసరి సతీష్ మాట్లాడుతూ శోభయాత్రలో పాల్గొన్న భక్తుల కోసం చలివేంద్రం ఏర్పాటు చేసిన మా ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ జుక్కల్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాబోయే రోజులలో మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తారని ,ఎల్లప్పుడూ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడటమే ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వాగ్మరే బల్ రాజ్,జిల్లా ఉపాధ్యక్షుడు రొబే సాయిలు,జుక్కల్ మండల ప్రధాన కార్యదర్శి మహేష్,ఉపాధ్యక్షుడు గజనంద్ గౌడ్,శ్రీధర్ గౌడ్, సాయి, అంజు, సురేష్, మహేష్, మనోజ్, సంతోష్, సాయి, నవీన్, బాబురే మహేష్,గోపాల్ ,తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 25-04-2024
4

బారాస రోడ్ షోలో పాల్గొన్న మాజీ శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆందోల్ నియోజకవర్గంలోని రేగోడు మండల కేంద్రంలో జరిగిన రోడ్ షో , కార్నర్ మీటింగ్ లలో జహీరాబాద్ బారాస పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ తో కలిసి పాల్గొన్న మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ...ఓటు మన జీవితాన్ని మన పిల్లల జీవితాలను మార్చేది.ఎన్నికలు రాగానే ఓట్లు అడగడానికి నాయకులు వస్తారు.పాలిచ్చే బర్రెకు గడ్డి వెయ్యాలి కాని గొడ్డు బర్రెకు కాదు. అదేవిధంగా పని చేసే వారికే ఓటు వేయాలి.తెలంగాణ రాకముందు గత ప్రభుత్వాలు డెబ్బై సంవత్సరాలలో చేయలేని పనులను పది సంవత్సరాల పాలనలో కేసీఆర్ చేసి చూపించారు.ఈ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం, ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. కరంటు మోటార్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు.ఈ ప్రాంతంలోని భూములకు సాగునీరందించడానికి బసవేశ్వర ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ గారు మంజూరు చేశారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ పథకాన్ని రద్దు చేసింది. మనం బతకడం కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల కోరికలను తీర్చడం ఇష్టం లేదు. ప్రజలను మోసం చేస్తుంది.గాలి అనీల్ కుమార్ ని ఎంపీ గా గెలిపిస్తే ఈ ప్రాంతానికి అవసరమైన బసవేశ్వర పథకాన్ని తిరిగి అమలు చేపిస్తాం.కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక రైతుబంధు ఇస్తానని ఇచ్చిండు, పెన్షన్ మొదట రూ. 1000 తరువాత రూ. 2000 చేసిండు. పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి రూ. లక్షా నూటపదహార్లు ఇచ్చిండు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు ఇచ్చారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిండు. కానీ ఇంతవరకు హామీలు అమలు కాలేదు.రైతుబంధు ఎకరాకు రూ. 15,000,కౌలు రైతులకు ఎకరాకు రూ. 15,000, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్,18 ఏళ్ళు దాటిన మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఇయ్యలేదు.అదేవిధంగా ఆసరా పెన్షన్ రూ. 4000 కు పెంచుతామన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4000 ఇస్తామన్నారు. 24 గంటల కరంటు ఇస్తామన్నారు.డిసెంబర్ 9న ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఇప్పటి వరకు లేదు. 200 యూనిట్ల వరకు కరంటు ఫ్రీ అన్నారు, లేదు. రూ. 500 కు గ్యాస్ సిలిండర్ ఇస్తా అన్నాడు. ఎక్కడా లేదు.ఇందులో ఏది కూడా అమలు చేయడం లేదు. హామీలు ఇచ్చి మోసం చేసిన రేవంత్ రెడ్డికి ప్రజలు ఓటు తో బుద్ధి చెప్పాలి. లేదు.బిజెపి పార్టీ అభ్యర్థి బిబి పాటిల్ గత పదేళ్ళు ఎంపీ గా ఉండి ఏనాడు గ్రామాలకు వచ్చి ప్రజలకు సేవ చేయలేదు, ఏ పని చేయలేదు.మనం అందరం కారు గుర్తుపై ఓటు వేసి బారాస అభ్యర్థి గాలి అనీల్ కుమార్ ని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అనే ఓటర్ మహాశయులను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ తోపాటు మండల ,గ్రామాల, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మెదక్ ఎంపీగా గెలిపించి ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం కల్పించండి

మెదక్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి.



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామ రెడ్డి ఇవాళ(బుధవారం) నామినేషన్ దాఖలు చేసిన తర్వాత కలెక్టరేట్ మీడియా పాయింట్ దగ్గర ఆయన మాట్లాడారు. ఈ రోజు రెండు సెట్లు నామినేషన్ వేశామని, రేపు(గురువారం) మరో రెండు సెట్లు వేయబోతున్నామని, గురువారం హరీష్ రావు, ఎమ్మెల్యేలు, అశేష అభిమానుల మధ్య రేపు దాఖలు చేయబోతున్నామని వివరించారు.రైతులను దుఃఖ సాగరంలో నింపింది కాంగ్రెస్ అని, ఒక్క నిమిషం ఆలోచించి ఓటు వేయాలన్నారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్ ప్రజలను మోసం చేశారని, ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, నాగలి, ఎడ్లు, నిరుద్యోగ భృతి అని మోసం చేశారన్నారు. ఇప్పుడు మళ్ళీ వస్తున్నారని వెంకట్రామారెడ్డి విమర్శించారు. దుబ్బాకలో 54 వేల ఓట్లతో ఘోర పరాజయం పాలయ్యారని, దుబ్బాకలో చెల్లని రూపాయి మెదక్ పార్లమెంట్ నియోజవర్గాల్లో ఎలా చెల్లుతుందని ప్రశ్నించారు. ప్రజలకు అధికారిగా ఉన్నానని, మరింత సేవ చేసేలా ఎంపీగా మీ ముందుకు వస్తున్నానని, ముగ్గురు అభ్యర్థుల గుణగణాలు చూసి ఓటు వేయాలని వెంకట్రామారెడ్డి కోరారు. కలెక్టర్ గా ఇక్కడే పని చేశానని, ఎంపీగా పోటీ చేస్తున్నానని, తన అదృష్టంగా భావిస్తున్నానని, కలెక్టర్ ఎంపీగా మీ ముందుకు వస్తున్నారని ఆశీర్వాదించాలని కోరారు. జీవితాంతం మీ సేవలో ఉంటానని, ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద పిల్లలకు విద్య అందిస్తున్నానని, ఫంక్షన్ హాల్స్ నిర్మించి ఉచితంగా సదుపాయం కలిపించానని వివరించారు.

దేశాయి పేట్ గ్రామంలో ఘనంగా హనుమాన్ రథోత్సవ వేడుకలు....

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని దేశాయిపేట గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి జన్మోత్సవం సందర్భంగా బుధవారం తెల్లవారుజామున గ్రామస్తులంతా ఐక్యమత్యంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, గ్రామంలోని పలు వీధుల వెంట వ్రతాన్ని రథం నీతిపుతూ తమ భక్తిని చాటుకున్నారు. బుధవారం మూడు గంటల సమయంలో ప్రతి ఏడు నిర్వహించే విధంగా గ్రామంలో కుస్తీ పోటీలను నిర్వహించనున్నామని గ్రామస్తులు తెలిపారు. చివరి కుస్తీ 5001 రూపాయి గా నిర్ణయించారు. ఈ పోటీలకు కర్ణాటక ,మహారాష్ట్ర నుంచి భారీ సంఖ్యలో మహిళ మల్లయోధులు రానున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటరమణ మాజీ ఎంపీపీ భువనేకర్ జ్యోతి ప్రకాష్. మాజీ సర్పంచులు శ్రావణ్ కుమార్ సాయ గౌడ్ లతోపాటు గ్రామ పెద్దలు కోటి ఫారెస్ట్ బాలయ్య, అయ్యేలా ఆనంద్ కుమార్, గాండ్ల హనుమాన్లు, గాండ్ల సాయిలు, విటల్ గౌడ్, తోపాటు గ్రామస్తులు యువకులు మహిళలు, తదితరులు ,పాల్గొన్నారు.

విజ్ఞానంతో సగర్వంగా జీవించవచ్చు

వయోజన విద్యాశాఖ డిప్యూటి డైరెక్టర్ బాబురావు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

విద్యను అభ్యసించడం వలన విజ్ఞానముతో సమాజంలో ఎలా బతకాలో నేర్పిస్తుందని, సమాజంలో సగర్వంగా జీవించవచ్చునని వయోజన విద్యా శాఖ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ ఏ బాబురావు తెలిపారు. స్టడీ టూర్ లో భాగంగా బుధవారం ఆయన పట్టణంలోని శ్రీపతి నగర్ లోని వయోజనవిద్య, కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా అభ్యాసకులు, శిక్షకులతో పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, మహిళలు మాత్రమే కుటుంబాన్ని,సమాజాన్ని తీర్చిదిద్దగలరని తెలిపారు.చదువుకునేందుకు వయస్సు అడ్డం కాదని,మహిళలు విద్యను మధ్యలో ఆపకుండా దూరవిద్య ద్వారా ఇంటర్,డిగ్రీ చదువుకునేందుకు ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. వయోజన విద్యా కార్యక్రమాల్లో జిల్లా ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. హార్టి కల్చర్, సెరి కల్చర్ జిల్లా అధికారి వి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ,విద్య వల్లనే మనిషికి సమాజంలో గౌరవం పెరుగుతుందన్నారు. పట్టుదలతో చదివి, ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి, జిల్లా స్థాయి అధికారిగా ఎదిగినట్లు తెలిపారు. విద్యను ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని,ఉన్నతంగా ఎదిగిందుకు విద్య తోడ్పడుతుందన్నారు. జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ, మహిళలకు చదువుతో పాటు ఆర్థికంగా ఎదిగేందుకు జిల్లా అధికారుల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం అభ్యాసకులు నోట్స్ ను అందించారు. సందర్భంగా కేంద్రం శిక్షకులు అతిథిలను ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో విద్యా శాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ ఏ సత్యనారాయణ మూర్తి, డిఆర్పి లు పోకల వెంకటేశ్వర్లు, అశోక్ రావు, బండ శాంకరీ, శిక్షణ కేంద్రం కో ఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, శిక్షణ కేంద్రం సూపర్వైజర్ ఉప్పులేటి నరేష్, రామసాని శేఖర్, శిక్షణ కేంద్రం ట్రైనర్ ఉప్పులేటి శారద, శిక్షకులు, అభ్యాసకులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ స్పీకర్

పోచారం శ్రీనివాస్ రెడ్డి మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడబీ

బాన్సువాడ నియోజకవర్గంలో పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి,బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి రెడ్డి బారాస పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .వర్ని మండలం సైద్ పూర్ గ్రామం గోవింద్ నాయక్ కుమారుడు వినోద్ వివాహానికి హాజరై నూతన వధూవరులు వినోద్ – లాస్య లకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు .వర్ని మండలం కూనీపూర్ గ్రామం నీల్ రెడ్డి కుమార్తె వామిక రెడ్డి కేశాకండన కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలో భారతి గార్డెన్స్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ కుమార్తె శాలిని వివాహానికి హాజరై నూతన వధూవరులు శాలిని – హరీష్ లకు శుభాకాంక్షలు తెలిపారు .నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో మాసని లక్ష్మి కాంత్ రెడ్డి కుమారుడు నరేందర్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులు నరేందర్ రెడ్డి – పావని లకు శుభాకాంక్షలు తెలిపారు .బీర్కూర్ మండల కేంద్రంలో బారాస పార్టీ సీనియర్ నాయకులు ఆవారి గంగారాం నూతన గృహప్రవేశ మహోత్సవము, వారి మనుమరాలు నామకరణ మహోత్సవానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ వివాహాది శుభకార్యాలలో నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పోచారం వెంట ఉన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోటీ చేస్తున్నాను

భువనగిరి పార్లమెంటు అభ్యర్థి నర్రి స్వామి కురుమ

టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం గెలుపే లక్ష్యంగా ప్రజాసేవ ధ్యేయంగా ముందుకు పోతున్న భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి నర్రి స్వామి కురుమ,జనగామ నియోజకవర్గం పర్యటనలో భాగంగా సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక జనగామ జిల్లా కార్యకర్తలు జిల్లా అధ్యక్షుడు చీర వీరస్వామి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిళా అంజయ్య, నర్రి స్వామి కి శాలువ కప్పి ఘనంగా సన్మానించి శివాజీ ప్రతిమను బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి కుర్మ, మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల జనాభా భువనగిరి నియోజకవర్గంలో అత్యధికంగా ఉండడం సంతోషకరమైనప్పటికీ ఓటు బ్యాంకు వేసుకునే విషయంలో వెనుకబడిపోవడం చాలా బాధాకరం కాబట్టి బడుగు బలహీన వర్గాలంతా చైతన్యమై మన ఓటు మనమేసుకుని మీ బడుగు బలహీన వర్గాల అభ్యర్థి అయిన స్వామి కుర్మనీ గెలిపించగలరని ప్రార్థిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా కార్యకర్తలని ఉద్దేశించి మీరందరూ వీర సైనికుల్లాగా పని చేయాలని తెలియజేశారు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా అధ్యక్షుడు చీర వీరస్వామి,మాట్లాడుతూ నర్రి స్వామి కురుమ గెలిచే వరకు అలుపెరుగని పోరాటం చేస్తామన్నారు.పతి గడపను తట్టి ఓట్లు అభ్యర్థిస్తామన్నారు. నర్రి స్వామి బీసీ విద్యార్థినేతగా ఉద్యమాలు నిర్వహించారు. నాలాంటి విద్యార్థులకు ఎన్నో స్కాలర్షిప్పు ఇప్పించారు. సామాజిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.కాబట్టి వారికి విద్యార్థి లోకం యువజన లోకం అందరు సంపూర్ణ మద్దతుగా నిలుస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక జిల్లా నాయకులు రాము కురుమ,రాజు మైల,రఘువీర్ వీరయ్య మల్లయ్య వివిధ సామాజిక సంఘాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సాధారణ సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేయడం జరిగిందని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, మండల ఎంపిపి గుర్రం మంగా శ్రీనివాస్ గౌడ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాధారణ సర్వసభ్య సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరు కానందున, కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన పద్మశాలి నాయకులు సింగం కృష్ణ

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం పద్మశాలి నాయకులు సింగం కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి,ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో నూతనంగా ఏర్పాటు అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నీ విజయవంతంగా అమలు జరుగుతున్నాయని ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చామని ఇది ప్రజా ప్రభుత్వమని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నుండి చామల కిరణ్ కుమార్ రెడ్డి,ని అత్యంత భారీ మెజారిటీ గెలిపించాలని మునుగోడు నియోజకవర్గ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి,ఉప్పల లింగస్వామి, ఉప్పల నాగరాజు,గునిగంటి దశరథ,రహీమ్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 25-04-2024

సమగ్ర శిక్ష ఉద్యోగుల టర్మినేషన్ విధానం తొలగించాలి

పిటిఐ లను అందరితోపాటు రి ఎంగేజ్ చేయాలి

ఔట్సోర్సింగ్ పద్ధతిలో వివిధ కేటగిరీలలో పనిచేస్తున్నాం.

చాలీ చాలని వేతనాలతో వెట్టి చాకిరి చేస్తూ బతికిడిస్తున్నాం...

రేగుల సహదేవ్ రాష్ట్ర అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

విద్యాశాఖలో అనుబంధంగా నడుస్తున్న తెలంగాణ సమగ్ర శిక్షలో దాదాపుగా 22వేల మంది ఉద్యోగులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో వివిధ కేటగిరీలలో గత 15-16 సంవత్సరాలుగా పనిచేస్తున్నాం. అప్పటినుండి చాలీ చాలని వేతనాలతో వెట్టి చాకిరి చేస్తూ బతికిడిస్తున్నాం. ఈ విధానాన్ని నిరసిస్తూ ఎన్నో కార్యక్రమాలు గతంలో చేపట్టడం జరిగింది. ఇలాంటి నిరవధిక నిరసన కార్యక్రమం ప్రధానంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం తరఫున గత సంవత్సరం ఆగస్టులో కూడా చేపట్టడం జరిగింది. ప్రధానమైన డిమాండ్స్ ఏమనగా సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి, ఈలోగా తక్షణమే టైం స్కేల్ కల్పిస్తూ టర్మినేషన్ విధానాన్ని ఎత్తివేయాలని, రెగ్యులరైజ్ అయ్యేంతవరకు ఆటో రెన్యువల్ చేయాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. నిరవధిక నిరసన

కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 13వ తేదీ నాడు హన్మకొండలోని సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక నిరసన శిబిరానికి అప్పటి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని హోదాలో ఏనుముల రేవంత్ రెడ్డి ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేసి మాట్లాడుతూ మన ప్రభుత్వం వచ్చిన 100 రోజులలో మీ సంఘ నాయకులను పిలిపించి మాట్లాడి మీ డిమాండ్స్ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే ప్రభుత్వంలో ఉన్న పెద్దలు అందరూ కూడా నిరసన కార్యక్రమాలకు హాజరై డిమాండ్స్ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం దాని ఊసే లేదు, పోగా టెర్మినేషన్ పేరుతో 3 - 4 రోజులు తొలగిస్తూ మమ్మల్ని ఆందోళనకు గురి చేస్తూ, ఆర్థికంగా కూడా నష్టపోతున్నాము. దీనిని మేము ఖండిస్తున్నాం.. అలాగే సమగ్ర శిక్షలో వేతనాలే అంతంత మాత్రం, అందరు కూడా దీన్నే నమ్ముకుని పని చేస్తున్నారు. ఈ టర్మినేషన్ అందరిని చేసి ,4 రోజుల గ్యాప్ లో రి ఎంగేజ్ చేస్తూ, పాఠశాల స్థాయిలో పనిచేసే పి టి ఐ (పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్) లను మాత్రం తొలగించి రి ఎంగేజ్ ఇవ్వకపోవడం వల్ల వారు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. ప్రతి సంవత్సరం ఇలా ఆగడం వల్ల తీవ్రమైన నష్టానికి గురవుతూ కుటుంబాన్ని నడపడం భారమవుతుంది. కావున ప్రభుత్వం తక్షణమే మానవతా దృక్పథంతో స్పందించి పీటీఐ లను కూడా రి ఎంగేజ్ చేయాలని కోరుతున్నాము..

బోర్లాం క్యాంప్ యువకులు బిజెపిలో చేరిక

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

నరేంద్ర మోడీ పథకాలకు ఆకర్షితులై జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీవీ బాటిల్ గెలుపు లక్ష్యంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బాన్సువాడ రూరల్ మండలం బోర్లం క్యాంపుకు చెందిన 11మంది కార్యకర్తలు బుధవారం భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సాయిబాబా, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు.

భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయం

గట్టుప్పల మండల కాంగ్రెస్ సేవాదళ్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్

టైమ్స్ ఆఫ్ వార్త - గట్టుపల్

భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయం గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్ తెలంగాణ రాష్ట్ర ఎనుముల రేవంత్ రెడ్డి సన్నిహితుడైన చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా తెలంగాణ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మునుగోడు నియోజకవర్గంతో పాటు గట్టుప్పల మండల ప్రజలు మూడు లక్షల మెజార్టీతో భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది మన భువనగిరి ఇంచార్జ్ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో భువనగిరి అభ్యర్థిని గెలిపించుకొని మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం బాటలు వేసుకుందామని చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సేవాదళ్ అధ్యక్షుడు మొహమ్మద్ అబ్బాస్

క్రీడా శిక్షకుల కొరకు దరఖాస్తులు ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియా వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ)ఆధ్వర్యంలో నిర్వహించు వేసవి క్రీడా శిబిరంలో పలు క్రీడలో అభ్యాసకులకు శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన శిక్షకుల నుండి దరఖాస్తులు కోరడం జరుగుతుందని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగుల పిల్లలకు వేసవి శిక్షణ కొరకు వివిధ అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, వాలీబాల్, ఫుట్ బాల్ తదితర క్రీడాంశాలలో శిక్షణ ఇచ్చేందుకు అర్హత కలిగిన శిక్షకుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి, సోమగూడెం, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ పట్టణాలకు చెందిన శిక్షకులు ఏప్రిల్ 29 లోపు పట్టణంలోని ఏరియా జిఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు. ఆయా క్రీడల్లో అనుభవం కలిగిన పిఈటి లు, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు అర్హులని తెలిపారు. వీరికి 25 రోజుల శిక్షణకు గౌరవ వేతనం సైతం అందిస్తామని తెలిపారు.

శ్రీ కోదండరామ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం జలాల్ పూర్ గ్రామంలో బుధవారం జరిగిన శ్రీ కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి . ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ బారాస పార్టీ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి శోభాయాత్రలో పాల్గొన్న మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

హనుమాన్ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని పెద్ద హనుమాన్ మందిరం , పాత బాన్సువాడ లోని హనుమాన్ మందిరంలో పూజలలో పాల్గొన్న మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , బాన్సువాడ నియోజకవర్గ బారాస పార్టీ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .అనంతరం చందూరు మండల కేంద్రం లోని హనుమాన్ మందిరంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన మృత్యుంజయ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పోచారం భాస్కర్ రెడ్డి . సాయంత్రం బాన్సువాడ పట్టణంలో జరిగిన హనుమాన్ శోభయాత్రను జెండా ఊపి ప్రారంభించిన పోచారం భాస్కర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, తదితరులు ,పాల్గొన్నారు.

నసుర్లాబాద్ మండల కేంద్రంలో బిజెపి ఇంటింటా ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడబీ

నసురుల్లాబాద్ మండల కేంద్రం లో బుధవారం బిజెపి నాయకులు ఇంటింటికి ప్రచారం చేపట్టి ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి నరేంద్ర మోడీ నాయకత్వం బలపరచాలని కోరడం జరిగింది .కేంద్ర ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు వివరించడం జరిగింది . ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు యాదవ్ ,మండల అధ్యక్షులు సున్నం సాయిలు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ గౌడ్, ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సతీష్, బూత్ అధ్యక్షులు గోపి, మల్లేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు మహేష్, ఓబీసీ మండల అధ్యక్షులు అక్కం లక్ష్మణ్ , నర్సింహా రెడ్డి, సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇఛార్జ్, తదితరులు ,పాల్గొన్నారు.

ఊరూరా ప్రచారం ఉష్ కాకి?

- ఏసీ కార్లలలో అభ్యర్థుల అనుయాయుల కోలాహలం
- ఒకవైపు మండుటెండలు..
- మరోవైపు వడగాడుపులు ఈదురు గాలులు..
- కళ్ళు లేని కబోదులు.. కాళ్లు లేని కుంటి వాళ్లతో సమ్మర్ పార్లమెంట్ అభ్యర్థులతో పరుగుల మార్తాన్ లా కనిపిస్తున్న ప్రచారం
- పోలింగ్ కు మిగిలినవి కేవలం 20 రోజులే?
- అన్ని పార్టీలలో నివురు కప్పిన నిప్పులా వర్గ,అంతర్గత విభేదాలు
- అభ్యర్థులందరూ పారాచూట్లే.. అగ్రనాయకత్వంపై ఆధారపడ్డవాళ్లే?
- సొంతంగా ప్రచారం చేసేందుకు ముందుకు రాని వైనం..

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

కంప్యూటర్ యుగంలో మారుతున్న కాలం అంతరించిపోతున్న మానవ రాజకీయ సంబంధాలను పునరాలోచి స్తే రాజకీయ చదరంగంలో నిశ్శబ్ద విప్లవం చోటు చేసుకుంటే.. ఓటర్లు వారి దగ్గర ఉన్న ఓటు అనే ఆయుధంతో చరిత్రను తిరగరాసే శక్తి వారి దగ్గర ఉంటుందని సెఫలాజిస్టులు అభిప్రాయపడుతున్నారు. నేటితో పార్లమెంట్ నియోజకవర్గం బరిలో దిగనున్న అభ్యర్థుల నామినేషన్ల గడువు మూసింది. మరో రెండు రోజుల్లో అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియగానే బరిలో మిగిలిన అభ్యర్థుల జాబితా ఆయా జిల్లాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, జిల్లా కలెక్టర్లు తుది అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నారు. అయితే ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల కమిషన్ ప్రకటించిన నాటి నుండి ప్రధాన రాజకీయ పార్టీల ఆశావాహులు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని నియోజకవర్గాలలో ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రధాన జాతీయ రాజకీయ పార్టీలతో పాటు, ప్రాంతీయ పార్టీలు ధన బలం కండబలం ఉన్న అభ్యర్థులను ఆచితూచి బరిలో దింపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు నియోజకవర్గాలలో ఆరు నియోజకవర్గాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించగా ఒక్క జనగాం నియోజక వర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించిన విషయం కూడా తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వైపు వీచిన గాలిలో కాంగ్రెస్ పార్టీ గణనీయంగా విజయాలు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పరిచింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీల అభ్యర్థులు సూర్యపేట ప్రాంతానికి చెందినవారు కాగా, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రంగారెడ్డి జిల్లాకు చెందిన అభ్యర్థి కావడంతో గత నెల రోజులుగా నియోజకవర్గాల వారీగా ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తు పరిమిత స్థాయిలో సందడి చేసిన విషయం పాటకులకు తెలిసిందే. కాగా గతంలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా బరిలోదిగి ఒకసారి విజయం సాధించి మరోమారు ఓటమిపాలై, గతంలో మునుగోడు బై ఎలక్షన్ సందర్భంగా బిజెపి పార్టీలో చేరిన అభ్యర్థి షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి బిజెపి అభ్యర్థిగా అతనికొన్న గత పరిచయాల మేరకు అంతర్గతంగా తన సామాజిక వర్గాలతో సమావేశాలు, పార్టీ సమావేశాలు ముమ్మరంగా ఆయా నియోజకవర్గాలలో నిర్వహిస్తూ సందడి చేస్తున్న విషయం తెలిసిందే. కాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లోని ఏడు అసెంబ్లీ స్థానాలలో కలిగి ఉన్న ముఖ్య నాయకులతో సమావేశాలు నిర్వహిస్తున్నారే తప్ప ఆపార్టీకి ఉన్న బలమైన క్యాడర్ ను,వారి వారి సామాజిక వర్గాన్ని కదిలించటం, గ్రామాలు మండలాలు నియోజకవర్గల స్థాయిలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడంలో విఫలమవుతున్నట్టు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేవలం పార్లమెంట్ నియోజకవర్గం లోని ఆరు నియోజకవర్గాలలో తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఉండటం,వారే తనను గెలిపిస్తారన్న నమ్మకంతో సత్తనడకన ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయే తప్ప ఎమ్మెల్యేలకు కాదని ఇంతవరకు ఏ మండలంలో గాని గ్రామాలలో గాని పర్యటించిన దాఖలాలు కనుచూపుమేరలో కనిపించడం లేదని సునిశితంగా పరిశీలిస్తున్న రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీలో ఇప్పటికే నెలకొని ఉన్న అంతర్గత గ్రూపు తగాదాలు, విభేదాలు నివురు కప్పిన కొలిమిలా దాగి ఉన్నాయి. నియోజకవర్గస్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులలో కోఆర్డినేషన్ లేక ఆ పార్టీ క్యాడర్ పైకి అందరూ కలిసి ఉన్నట్లే నటిస్తూ విలవ లాడుతుంది. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల అనంతరం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 35 నియోజకవర్గాలలో విజయం సాధించిన కౌన్సిలర్లు ఓడిపోయిన కౌన్సిలర్ల మధ్య అంతర్గతంగా విభేదాలు కొట్టుమిట్టాడుతున్న వాటిని పరిష్కరించే నాయకుడు లేక పార్టీ వాషింగ్ మిషన్ లా కనిపిస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా ఒక స్థానిక నాయకుడు గజ్వేల్ కోఆర్డినేటర్ గా వెళ్ళిపోతే, మరో సేవాదళ్ నాయకుడు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ గా వెళ్లిపోయిన విషయం తెలిసిందే. మరో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు అంటి ముట్టనట్టుగా వివరిస్తున్న విషయం తెలిసిందే.ఈ పరిస్థితులలో ఎన్నికల కోలాహలం ముచ్చటకైన కనిపించడం లేదని పరిశీలకు భావిస్తున్నారు. అంతేగాక ఒక రాజకీయ నాయకుడి పై మరో రాజకీయ నాయకుడికి నమ్మలేని స్థితిలో కోట్టిమిట్టాడుతుండం విశేషం. అంతేగాక పైకి అందరు కలిసి ఉన్నట్లే నటిస్తూలో లోన అభిప్రాయ విభేదాలు పొడచూపు తున్నాయన్న అభిప్రాయంతో రాజకీయాలు సయ్యాట లాడుతున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఖరారైనప్పటికీ వారు ఇప్పటికైనా స్వతంత్రంగా గ్రామ గ్రామాన, గడప గడపకు బూత్ స్థాయి నుండి క్యాడర్ కదిలించి ప్రజల్లో దూసుకుపోవాలని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు. ఈ క్లిష్ట పరిస్థితులలో ఒకవైపు మండుటెండలు.. మరోవైపు వడగాడుపులు ఈదురుగాలులతో ప్రకృతి వేడిపుట్టిస్తూ సందడి చేస్తుండగా

అభ్యర్థుల ప్రచార శైలిని పరిశీలిస్తుంటే ఈ ఎంపీ అభ్యర్థుల ఎన్నికలు కళ్ళు లేని కబోదులు... కాళ్లు లేని కుంటి వాళ్ళతో సమ్మర్ పార్లమెంట్ ఎన్నికల మార్తాన్ పరుల పందెం నిర్వహిస్తున్నట్లు కనిపిస్తుందని రాజకీయ సేఫాలజిస్టులు భావిస్తున్నారు..

నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి నామినేషన్ ను నల్గొండ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న సందర్భంగా పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు జానారెడ్డి,జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ పార్లమెంట్ ఇంచార్జ్ రాష్ట్ర సేవల కార్యదర్శి పిట్టల బాలరాజ్, జిల్లా పార్టీ అధ్యక్షులు సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 25-04-2024

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్...

ఎడపల్లిలో నిర్వహించిన కార్నర్ మీటింగ్....

పలువురు ముఖ్యనేతల గైర్హాజర్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గత అసెంబ్లీ ఎన్నికలలో మోసపూరిత హామీలిచ్చి గద్దె నెక్కి అనంతరం వాటిని విస్మరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలు నిలదీయాలని, బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ప్రజలను కోరారు. బుధ వారం రాత్రి బోధన్ నియోజక వర్గం లోని ఎడపల్లి మండల కేంద్రంలో ఆయన కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆచరణ సాధ్యం కాని హామీలతో గత అసెంబ్లీ ఎన్నికలలో ప్రజల ను మోసం చేసి గద్దె నెక్కాడని ఆయన విమర్శించారు. అబద్దపు మాటలకు ప్రజలు మోస పోయారని, ఇకపై అలా మోసపోకుండా ప్రజలు ఆలోచించి బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను ఎంపిలుగా గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో అధికారంలో వుండగా బోధన్ నియోజక వర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని, చక్కెర ఫ్యాక్టరీని ప్రైవేటు పరం చేసి రైతులను ముంచిందన్నారు. తిరిగి వారే చక్కెర ఫ్యాక్టరీని ప్రారంబిస్తామంటూ మరోసారి చెరకు రైతులను మోసం చేయ డానికి అబద్దపు ప్రచారాలకు తెరదించారని అన్నారు. రైతులు వీరి మాటలు నమ్మి మరోసారి కాంగ్రెస్ చేతిలో మోసపోవద్దని హితవు పలికారు.బిఆర్ఎస్ పార్టీ గాని, తాను గాని ప్రజలకు వాగ్దానం చేస్తే వాటిని అమలు చేసి తీరుతామని, కాంగ్రెస్ పార్టీ నాయకుల మాదిరిగా అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేయబోమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కడానికి కల్యాణ లక్ష్మికి తోడుగా తులం బంగారం ఇస్తామని మహిళలకు 2500 ఇస్తామని, రైతులకు రెండులక్షల రూపాయల రుణ మాఫీ చేస్తామని, దాన్యంక్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని, రైతుబందు రెండింతలు చేస్తామని, 4000 రూపాయల వృద్దాప్య పెంచను ఇస్తామని, యువతకు 4000 రూపాయల నిరుద్యోగ బృతి ఇస్తామని వీటితో పాటు 420 హామీలను ప్రజలకు ఇచ్చిందని, వాటిలో ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆయన విమర్శించారు. కాబట్టి ప్రజలు వీటిని దృష్టిలో వుంచుకొని కాంగ్రెస్ పార్టీనాయకులకు ఎన్నికలలో ఓటుతో తగిన బుద్ధి చెప్పి ప్రజల సంక్షేమానికి నిరంతరం పాటు పడే బిఆర్ఎస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గిర్దావార్ గంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమని అయేషాఫాతిమా, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దేరేడి శ్రీరాం, మండల మాజీ ఎంపిపి గైని పోచయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ మారబోమంటూనే షాకిస్తున్న గులాబీ నేతలు...

కార్నర్ మీటింగుకు ముఖ్య నేతల గైర్హాజరు..

గులాబీకి సొంత పార్టీ నేతలే వరుస షాకులిస్తున్నారు. పార్టీ మారబోమంటూ ప్రకటనలు చేస్తూనే మరోవైపు పార్టీ మీటింగులకు గైర్హాజరు అవుతున్నారు. కొందరు పార్టీ నేతల తీరు నచ్చక పోవడంతో వారంతా గైర్హాజరు అవుతున్నట్లు తెలుస్తుంది.లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలో బిఆరెస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విట్ఠల్ రావు, బోధన్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా తదితరులు హాజరై కార్నర్ మీటింగ్ నిర్వహించగా ఎడపల్లి మండల ముఖ్య నేతలు గైర్హాజరు కావడం విస్మయానికి గురి చేస్తుంది.బిఆరెస్ ఎంపీపీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్ తో పాటు పలువురు మాజీ తాజా సర్పంచులు,ఆయా గ్రామాల బిఆరెస్ ఎంపీటీసీలు, ఉపసర్పంచ్ లు హాజరు కాకుండా ఉండడంతో కార్నర్ మీటింగ్ వెలవెల బోయింది. గైర్హాజరుకు ముఖ్య కారణం ఓ నాయకుని వైఖరి కారణమనేది తేటతెల్లం అవుతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం బిఆరెస్ పార్టీలో నేతలం దరూ కారు దిగుతుంటే ఉన్న నేతలను పట్టించుకోక పోవడమే కాకుండా సరైన గుర్తింపు లేదని వారు వాపోతున్నారు.లోక్ సభ ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొనకుండా ఆనేతలు ఎలాంటి నిర్ణయం తీసుకొంటారో మరి వేచి చూడాల్సిందే.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పర్యావరణాన్ని కాపాడానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సింగరేణి ఏరియాలోని కేకే 5 గని మేనేజర్ అల్లావుద్దీన్ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గని పరిసర ప్రాంతాల్లో గని అధికారులు, కార్మిక సంఘం నాయకులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రకృతిని కాపాడుకుంటేనే భావితరాలకు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. గాలి, నీరు తదితర పంచభూతాలను మానవులు ఏ విధంగా కలుషితం చేస్తున్నారో ఆలోచించి, వాటిని కలుషితం కాకుండా నివారించి, పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడుకోవాలన్నారు. సింగరేణి యాజమాన్యం ఆదేశాల మేరకు జూన్ 5 వరకు పర్యావరణ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గని అసిస్టెంట్ మేనేజర్ జశ్వంత్, వెంటిలేషన్ అధికారి బలరాం, ఇంజనీర్ శ్రీనివాస్, సర్వేయర్ మహేందర్, ఏఐటీయూసీ గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బుద్ధె రాజేశ్వర్ మరణం పట్ల సాలూర గ్రామస్తుల నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రైసస మాజీ కన్వీనర్, బోధన్ ఎంపీపీ బుద్ధె సావిత్రి భర్త బుద్ధె రాజేశ్వర్ మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో అకాల మరణం చెందడం పట్ల సాలూర గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సాలూర మండల కేంద్రంలో మంగళవారం రాత్రి రాజేశ్వర్ చిత్ర పటం ముందు కొవ్వొత్తులు వెలిగించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాలూర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ హన్మంత్ రావు బిహారి మాట్లాడుతూ సీనియర్ నాయకుడు బుద్ధె రాజేశ్వర్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుల మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రజా సేవే పరమాధిగా భావించే నాయకుడు బుద్ధె రాజేశ్వర్ అని కొనియాడారు. ఆయన లేని లోటును ఎవరు పూడ్చలేరని ఆయన పేర్కొన్నారు.

గతంలో మాదిరి ప్లేడే లు కల్పించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ కార్మికులకు కోవిడ్ ముందు అమలు చేసినట్లు అన్ని సెక్షన్ల కార్మికులకు ప్లేడే లు కల్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో వర్క్ షాప్ లోని పలు సమస్యలపై వర్క్ షాప్ ఇంజనీర్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియా వర్క్ షాప్ లో పాత మిషిన్ల స్థానంలో కొత్త మిషిన్లు ఏర్పాటు చేయాలన్నారు.వర్క్ షాప్ లోని అన్ని సెక్షన్లకు నాణ్యమైన కొత్త టూల్స్ అందజేయాలని, కార్యాలయం పనిచేస్తున్న సిబ్బందికి కొత్త కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. టిఐఎస్సిఓజి లు తయారు చేస్తున్న కార్మికులకు ఇన్సెంటివ్ అర్హత కల్పించాలన్నారు.అదేవిధంగా వర్క్ షాప్ లో ఖాళీగా ఉన్న మౌల్డర్, బ్లాక్ స్మిత్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వాహనాలను సర్వీసింగ్ చేసే ఆటో గ్యారేజ్ సెక్షన్లో సర్వీసింగ్ ప్లాట్ ఫాం ను ఏర్పాటు చేయాలన్నారు. ఏరియా వర్క్ షాప్ లో డిప్యూటేషన్ పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్క్ షాప్ పిట్ కార్యదర్శి బేతి భరత్, నాయకులు జే సంతోష్, అన్వేష్, ఓ మధు, సదానందం, ఎస్ శ్రీనివాస్, ప్రమోద్, జాహిద్ అలీ, రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

కాంగ్రెస్ పార్టీ నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రా రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తా - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం రాబోయో భువనగిరి పార్లమెంట్ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం కాయమని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రా రెడ్డి ఓ ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 వంద,రోజుల్లో ఇచ్చిన 6 ఆరు, గ్యారంటీలను నెరవేర్చమని ఇది ప్రజా పాలన ప్రభుత్వమని,కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శాయశక్తులా పని చేస్తమన్నారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుంటామని అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే బడుగు బలహీన వర్గాల రైతులు సుబిక్షంగా ఉంటారని, అందరికి న్యాయం జరుగుతుందని ఆశిస్తు ప్రతి గ్రామ శాఖలు నాయకులు, కార్యకర్తలు,పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న రాష్ట్ర సేవా అధ్యక్షుడు మిద్దెల జితేందర్

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం కృషి కృషి చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

జరుగును పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా వారిలో ఉన్న చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయ కోసం సేవాదళ్ నాయకులు కార్యకర్తలు కృషియాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవా అధ్యక్షులు మిద్దెల జితేందర్ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఘనంగా పూజలు నిర్వహించారు. ఆయనకు యాదాద్రి భువనగిరి జిల్లా సేవా నాయకులు షేక్ వాజిద్, రేవంత్ సైన్యం జిల్లా అధ్యక్షులు నజీర్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నాయకత్వంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు సేవాదళ్ జిల్లా కమిటీ, మండల కమిటీ, పట్టణ కమిటీలు కష్టపడి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మన యాదాద్రి జిల్లా కాంగ్రెస్ కమిటీ స్వాగతం సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వం వర్ధిల్లాలి ఈరోజుశ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనం అనంతరం మాట్లాడుతూ యాదాద్రి జిల్లా పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు అందరూ కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా కమిటీ మండల కమిటీ బూత్ కమిటీ స్థాయిలో పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చామల కుమార్ రెడ్డిగెలుపు 20 రోజులు కష్టపడి గెలిపించుకోవాలి యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో మన పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విప్ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అలాగే భువనగిరి ఎమ్మెల్యే %శ్రీ%అనిల్ కుమార్ రెడ్డినాయకత్వంలో సేవాదళ్ వాలంటరీస్ పనిచేయాలని కోరినారుయాదగిరిగుట్టలో జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జనరల్ సెక్రెటరీ ఎండి వాజిద్ సన్మానించినకాంగ్రెస్ జిల్లా నాయకులు రేవంత్ సైన్యం జిల్లా అధ్యక్షులు ఎండి నజీర్ అలాగే కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి సేవాదళ్ పిట్టల బాలరాజ్. సుబ్బురు శ్రీనివాస్ రవీందర్ రెడ్డి

మరోమారు కేంద్రంలో బీజేపీ సర్కారు కొలువుదీరాలి : దుర్గాప్రసాద్

బీజేపీ విజయాన్ని కాంక్షిస్తూ మెట్ల మార్గంలో నడుచుకుంటూ వెళ్లి ఏడుకొండల స్వామిని దర్శించుకున్న నేతలు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డితోపాటు వారణాసిలో ప్రధాని నరేంద్రమోడీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని కోరుతూ మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ ఒబీసీ మొర్చా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ ఆద్వర్యంలో దీపక్, శివకుమార్, సిహెచ్ రాజు ప్రభృతులు కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వారిని మెట్ల మార్గం ద్వారా నడుచుకుంటూ వెళ్లి దర్శించుకున్నారు. ప్రజా సేవకులైన కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో ఎంపీగా విజయాన్ని అందుకోవడంతోపాటు నరేంద్రమోడీ మూడోసారి ప్రధానమంత్రి పీఠాన్ని అధిష్టించాలని ఏడుకొండల స్వామిని కోరుకున్నట్లు ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ తెలిపారు. మోడీతోనే దేశంలో ప్రగతి, సుస్థిరమైన పాలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తన మనోవాంఛ నెరవేరి మరోమారు కేంద్రంలో బీజేపీ సర్కారు కొలువుదీరాలని ఆయన ఆకాంక్షించారు.

వివాహ వేడుకల్లో పుట్టపాక చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

నారాయణపురం మండలం లోని పుట్టపాక గ్రామానికి చెందిన యాదాద్రి భువనగిరి పద్మశాలి ప్రధాన కార్యదర్శి కుమారుడి గజం సత్యనారాయణ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న పుట్టపాక పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వర్కాల వెంకటేశం. నారాయణపురం పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గజం శ్రవణ్ కుమార్ నేత. నాయి బ్రాహ్మణ అధ్యక్షులు కానుగుల యాదయ్య. కొలను వెంకటేష.కర్నాటి నరసింహ గౌడ్. బండమీది శీను. మిరియాల రాములు. ఐతరాజు మారయ్య. తదితరులు పాల్గొన్నారు

పౌష్టికాహారంతోఆహారంతోనే పిల్లల ఎదురుగుదల

ఐసిడియస్ సూపర్వైజర్ కనిత

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ వార్షిక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడి యస్ సూపర్వైజర్ కనిత కుమారి మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారంతో పాటు మెరుగైన విద్యా ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అరుణ కళావతి కవితా కుమారి మాజీ సర్పంచ్ పూలమ్మ మల్లేష్ ,బాలింతలు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 25-04-2024

శేరిలింగంపల్లిలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపిస్తాం..

వి.పూజిత జగదీశ్వర్ గౌడ్,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గ హాఫీజ్ పెట్ డివిజన్ రామకృష్ణ నగర్ నందు చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి సంపూర్ణ మద్దతుగా నిలవాలని,శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు...

గడ్డం రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి..

క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ తెలంగాణ

ఇంటింటి ప్రచారం లో వెంకటేష్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తరపున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్లో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆసక్తి ఉన్నవారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కార్పొరేటర్ కాలనీలోని గడప గడపకు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి రంజిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, సిహేచ్ . భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, సంగమేష్, యాదగిరి, అగ్రవాసు, మహేష్, వసంత, సిద్దయ్య, మీసాల జనయ్య, తదితరులు పాల్గొన్నారు...

ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించి సత్తా చాటిన గోలి రశ్మిత

మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బంధుమిత్రులు శ్రేయోభిలాషులు గోలి రష్మిత కు శుభాకాంక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

2023-2024 విద్యా సంవత్సరం మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేశారు. ఈ ఫలితాల్లో ఎల్బీనగర్ లోని అవినాష్ కాలేజ్ లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎం ఇ సి గ్రూపును తీసుకొని చదువుతున్న గోలి రశ్మిత ఇంటర్ ఫలితాల్లో 496/500 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించి ప్రభంజనం సృష్టించింది. రామంతపూర్ పరిధిలోనీ కె సి ఆర్ నగర్ లో నివాసముంటున్న గోలి శ్రీనివాస్, రమాదేవి దంపతుల ప్రథమ పుత్రిక గోలి రశ్మిత రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చాటడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు విద్యార్థినికి అభినందనలు తెలిపరు. వారింట పండుగ వాతావరణం నెలకొంది. భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని బంధుమిత్రులు శ్రేయోభిలాషులు విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేశారు.

పలు కార్యక్రమాలకు హాజరైన కాంగ్రెస్ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం నాగిలి గొండ గ్రామంలో ఎంపిటిసి చాట్ల భగవాన్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులు. చింతకాని మండలం వందనం గ్రామంలో చింతకాని మండల మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందలో ఘోర రోడ్డు ప్రమాదం

ఎదురెదురుగా బస్సు, బైక్ ఢీ.. అక్కడికక్కడే ముగ్గురు మృతి.. చికిత్స పొందుతూ మరో యువకుడు మృతి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద శివారులో ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువకుడిని వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన వర్ధన్నపేట మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు స్థానికు లు తెలిపిన వివరాల ప్రకారం.. వర్ధన్నపేట నుండి వరంగల్ వైపు వెళ్తున్న ఓ ప్రైవే టు ట్రావెల్ బస్సు వర్ధన్నపేట వైపు వస్తున్న ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీకొ న్నాయి. ఈ ఘటనలో ద్విచక్రవాహ నంపై ప్రయాణిస్తున్న నలుగురు యువకులలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువకుడిని చికిత్సకోసం వరంగల్ ఎంజిఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. మృతులు వరుణ్ తేజ, సిద్దు, గణేష్, రనిల్ కుమార్ లుగా పోలీసులు గుర్తించారు. మృతులు వర్ధన్నపేట మండలం ఇల్లం ద గ్రామానికి చెందినవారు కాగా, యువకుల మృతితో వారి కుటుంబ సభ్యుల రోదన వర్ణనా తీతంగా మారింది. ఈ ఘటన తో ఇల్లంద గ్రామంలో విషాద ఛాయలు అలముకు న్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. రాత్రి సమయంలో ప్రమాదం జర గడంతో మృతదేహాలు రోడ్డుపై ఉండగా, దాదాపు గంటన్నర సేపు జాతీయ రహదారిపై వాహనా లు నిలిచిపో వడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వెంటనే స్పందించిన వర్ధన్నపేట పోలీసులు మృతదేహాలను మార్చురీకి తరలించి, ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

సాటి మనిషికి సహాయం చేయడమే భగవంతుని సేవ

సత్యసాయి సేవాసమితి కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

సాటి మనిషికి సహాయం చేయడమే భగవంతుని అన్నింటికన్నా ఇష్టమైన సేవ అని, సహాయం కావలసిన వారిని గుర్తించి సహకరించాలని సత్యసాయిసేవాసమితి కురవి మండలకన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో శ్రీసత్య సాయిసేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరాధన ఉత్సవాల్లో భాగంగా నారాయణసేవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా కురవిలోని శ్రీవీరభద్రస్వామివారి దేవాలయం వద్ద సుమారు 150 మందికి పులిహోర, పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని, సత్యసాయి బోధించిన పవిత్రమార్గం అదేనని తెలిపారు. శ్రీసత్యసాయిసేవాసమితి కురవిశాఖ ఆధ్వర్యంలో అనేక సేవాకార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములు కావాలని కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి తిరుమలరావు, లక్ష్మి, యశ్వంత్, కర్నాటి మోహన్ రావు, నాగమణి, సరిత, నవ్య, స్వరూప,మల్లేశ్వరి, మంజుల, రమాదేవి,లలిత, సాయి, వేమిశెట్టి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

పేదింటి వివాహానికి పట్టు వస్త్రాలు అందజేత

పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కవిత రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండల కేంద్రానికి చెందిన కుమ్మరి నారాయణ సావిత్రి దంపతుల కూతురు లహన్వి వివాహానికి కవిత పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కవిత రెడ్డి పట్టు వస్త్రాలు అందించారు. వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో ఉన్న ఆనందం దేంట్లో దొరకదని పేద ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ దంపతులు కవిత రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో నరసింహారెడ్డి శ్రీపాల్ నాగరాజు శేఖర్ వేణు తదితరులు పాల్గొన్నారు

ఇంటర్ ఫలితాల్లో కె.జి.బి.వి మాక్లూర్ విద్యార్థినిల ప్రతిభ

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

బుధవారం రోజు విడుదలైన ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో కె.జి.బి.వి మాక్లూర్ కళాశాలకు చెందిన విద్యార్థులు, ప్రథమ సంవత్సరం ఫలితాల్లో, బైపసి విభాగం లో, స్పందన 423/440 ప్రథమ స్థానంలో నిలిచింది. యం.పి.సి విభాగంలో %దీ%. వైష్ణవి 426/ 470 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిం ది. అలాగే రెండవ సంవత్సరం ఫలితాల్లో బైపిసి విభాగంలోని . శ్రీనిత్య 917/1000 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. యంపిసి విభాగంలో నిహారిక 922/1000 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరంలో 56 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 43 మంది విద్యార్థులు 77 శాతంలో ఉత్తీర్ణతను సాధించారు. ద్వితీయ సంవత్సరంలో, 60 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 56 మంది విద్యార్థులు 93 శాతంతో ఉత్తీర్ణతను సాధించారు. విరిని కళాశాల ప్రత్యేక అధికారిణి సి హెచ్ . ప్రగతి మరియు కళాశాల సబ్బంది అభినందించారు .

బోయ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల మునయ్య

జిల్లా ప్రధానకార్యదర్శిగా భూపని పెద్దులు నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

యాదాద్రిభువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలకేంద్రానికి చెందిన గుజ్జుల మునయ్య,ను బోయ హక్కుల పోరాట సమితి(బి.హెచ్.పి.ఎస్) రాష్ట్ర కార్యదర్శిగా,భూపని పెద్దులు ను జిల్లా ప్రధానకార్యదర్శిగా,బోయిని శ్రీను,భూపని నరేష్ లను జిల్లా కమిటి సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర కమిటి తీర్మానించి ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు మీనగ గోపి బోయ వారికి నియామక పత్రాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయణ మహాకావ్యన్ని రచించి ప్రపంచానికి కుటుంబవ్యవస్థను పరిచయం చేసిన వాల్మీకి వారసులుగా వాల్మీకిబోయల హక్కులసాధనకై పోరాడుతూ వాల్మీకి బోయల ఎస్.టి రిజర్వేషన్ పునరుద్ధరణ ఉద్యమంలో తమవంతు పాత్ర నిర్వహిస్తూ సంఘ సంస్థాగత బలోపేతానికి కృషిచేస్తామని అన్నారు.అదేవిధంగా ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి బోయలను ఎస్.టి జాబితాలో చేర్చి వాల్మీకి బోయలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి బోయల అభివృద్ధికి పాటుపడాలని డిమాండ్ చేశారు.తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి హెచ్ పి ఎస్ నాయకులు మీనుగు రఘుపతి,కిష్ట లక్ష్మణ్,బోగే చందర్ రావు,పుట్ట అంజయ్య,గుజ్జుల యాదయ్య,పుట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో రెసిడెన్షియల్ బాలుర కళాశాల విద్యార్థులు విజయకేతనం

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

పోచంపాడు బాలుర కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 75% ఉత్తీర్ణులైనట్లుగా ద్వితీయ సంవత్సరంలో 94/ శాతం విద్యార్థులు పరీక్ష ఫలితాలలో విజయం సాధించినట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ %అ%. తార సింగ్ తెలిపినారు ప్రథమ సంవత్సరంలో అమర్ సింగ్ 432.బీపీసీ సాయికుమార్ ఎంపీసీ 465 ద్వితీయ సంవత్సర%శీ%... ఎంపీసీ బి వర్షిత్ 978./1000 ఈ. గణేష్ బైపిసి 889/1000 విజయం సాధించినట్లు కళాశాల విద్యార్థులను కళాశాల సిబ్బంది అభినందించారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 25-04-2024

కాళేశ్వరంపై చర్చకు రా..

మొదటి పేజీ తరువాయి)..

బీజేపీ నేతలు ఇప్పుడు ఓట్లు అడగటానికి వస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలని ఓటర్లకు సూచించారు.

భూములను మింగే అనకొండ 'అరూరి'

బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి మొన్న చిత్తుగా ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్.. వేషం మార్చుకొని బీజేపీ అభ్యర్థిగా వస్తున్నారని.. మళ్లీ ఆయన్ను గెలిపిస్తే అనకొండై మీ భూములను మింగుతారని సీఎం ఎద్దేవా చేశారు. భూములు ఆక్రమించే అరూరి రమేష్ కావాలో, పేదలకు వైద్యం అందించే కడియం కావ్య కావాలో తేల్చుకోవాలని పిలుపునిచ్చారు.

'కడియం' నిజాయితీని చూసే చేర్చుకున్నం..

కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీని సంప్రదించలేదని, తానే స్వయంగా ఆయన్ను సంప్రదించానని, అలాంటి నిజాయితీపరుడుంటే ఆయన అనుభవాన్ని రంగరించి మంచి పాలన అందించొచ్చని కాంగ్రెస్‌లో చేర్చుకున్నామని సీఎం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే వరంగల్ ప్రజలు కొండా సురేఖను ఎమ్మెల్యేగా గెలిపించారని, మరో ఆదివాసీ ఆడబిడ్డ సీతక్కను ఎమ్మెల్యేగా చేశారని, ఇప్పుడు వారిద్దరూ మంత్రులుగా వున్నారన్నారు. అదేవిధంగా మరో ఆడబిడ్డ డాక్టర్ కడియం కావ్యను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపితే ప్రజల తరపున తన గళాన్ని విప్పి ఏం చేయనుందో ఈ సభలో ఆమే స్వయంగా చెప్పారని అన్నారు. రాహుల్‌గాంధీ ప్రధానయ్యే అవకాశం వచ్చిందని, ఇక్కడ కావ్యను ఎంపిగా గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలని కోరారు.

వరంగల్‌కు వరాల జల్లు

వరంగల్ నగరానికి ఇండిస్ట్రియల్ కారిడార్, చెత్త నుంచి విద్యుదుత్పత్తి ప్లాంట్ ఏర్పాటు, మామునూరు విమానాశ్రయం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తానని సీఎం హామీ ఇచ్చారు. కడియం శ్రీహరి అనుభవంతో ఎస్సారెస్పీ మొదటి, రెండో దశ, దేవాదుల ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ప్రతి ఎకరాకూ సాగునీరందిస్తామన్నారు. టెక్స్‌టైల్స్ పార్క్‌ను అభివృద్ధి చేసి చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తామన్నారు. హన్మకొండ జిల్లా మడికొండలో నిర్వహించిన జనజాతర సభకు హన్మకొండ డీసీసీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా.. మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, సీతక్క, సీఎం సలహదారుడు వేం నరేందర్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, యశస్వినీరెడ్డి, కెఆర్.నాగరాజు, సిట్టింగ్ ఎంపి పసునూరి దయాకర్, మహ్మద్ రియాజ్, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్,

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.శ్రీనివాసరావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్.రంగయ్య, హన్మకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, సింగారపు ఇందిర, ఝాన్సీరెడ్డి, ఇనుగాల వెంకట్రాంరెడ్డి, దొమ్మాటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మూసీలో వేసినట్టే..

2004 సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో దత్తాత్రేయను ఓడించి అంజన్ కుమార్‌ను ఎంపీగా గెలిపించారని, అప్పటి చరిత్రను పునరావృతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే రాబోతున్నదన్నారు. సికింద్రాబాద్ నుంచి ఎంపీగా ఏ పార్టీ గెలుస్తదో అదే పార్టీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే ఆనవాయితీ ఉందని చెప్పారు. ఆనాడు సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడంతో కేంద్రంలో సోనియమ్మ నాయకత్వంలో తమ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. మళ్లీ 20 ఏండ్ల తర్వాత ఆనాటి రోజులను పునరావృతం చేయడానికి దానం నాగేందర్ గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. దానం గెలిచి కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యత నిర్వహిస్తారని చెప్పారు. సికింద్రాబాద్‌లో బీజేపీ అభ్యర్థులు గెలిచినా, కేంద్ర మంత్రులైనా హైదరాబాద్‌కు చేసిందేమీ లేదన్నారు. గోదావరి, కృష్ణా జలాలను హైదరాబాద్‌కి తీసుకొచ్చింది కాంగ్రెస్సేనని, ఈ విషయంపై చర్చపెడదామని.. ఇందుకు కేటీఆర్ సిద్ధమా అన్ని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు మంచోడే కానీ, కేసీఆర్‌ను నమ్ముకుంటే ఆయన మునిగినట్టేని, అతని పరువు తీయడానికే సికింద్రాబాద్ అభ్యర్థిగా నిలబెట్టారన్నారు. పద్మారావు నామినేషన్‌కు కేసీఆర్, కేటీఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. సికింద్రాబాద్ టికెట్‌ను బీజేపీకి తాకట్టుపెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మూసీలో వేసినట్టేనన్నారు. మత చిచ్చుపెట్టి ఎన్నికల్లో గెలువాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు.

చేపూరి ప్రణయ్‌కి స్టేట్ మొదటి ర్యాంక్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ఫలితాల్లో రైల్వే కాలనీ(నాగులవంచ) కి చెందిన చేపూరి ప్రభాకర్ రావు కానిస్టేబుల్ కుమారుడు చేపూరి ప్రణయ్ కి స్టేట్ మొదటి ర్యాంక్ (468/470)రావటం జరిగింది.

ఇంటర్ ఫలితాలలో ఆదర్శ పాఠశాల విద్యార్థుల సత్తా

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాల్లో పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల విద్యార్థులు మరోసారి మంచి ఫలితాలు సాధించి, సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి మాట్లాడుతూ, పాఠశాల నుండి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 122 మంది విద్యార్థులకు గాను 107 విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా 88 శాతం ఉత్తీర్ణత శాతం సాధించామని, అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో 108 విద్యార్థులకు గాను 96 మంది విద్యార్థులు 89 శాతం సాధించామని తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల నుండి ద్వితీయ సంవత్సరం ఎంపిసి లో ఈ సుప్రీతి ప్రియా 976 మార్కులు, ఈ స్నేహిత 966 మార్కులు, కే శివాని 965 మార్కులు, కే నక్షిత 952 మార్కులు, బైపిసి లో కే వైష్ణవి 977 మార్కులు, సిహెచ్ స్పందన 976 మార్కులు, ఈ శరణ్య 946 మార్కులు, సీఈసీ లో బి సంకీర్తన 945 మార్కులు, జే రమాదేవి 941 మార్కులు, మొదటి సంవత్సరం ఎంపీసీ లో జి అనూష 462 మార్కులు, టి హర్షిత 459 మార్కులు, పి శృతి 455 మార్కులు, సిహెచ్ గీతిక 448 మార్కులు, బైపిసి లో పి వైశాలి 428 మార్కులు,పి ఏక్తా శ్రీ 422 మార్కులు, బి శరన్మయి 422 మార్కులు, ఎం హాసిని 421 మార్కులు, సీఈసీ లో ప్రతిమాదేవి 457 మార్కులు, కే నవ్య శ్రీ 456 మార్కులు, కే శ్రీనిధి 455 మార్కులు, ఏ హన్సిక 450 మార్కులు సాధించారని తెలిపారు.

ఉషోదయ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని ఉషోదయ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఎంపీసీ గ్రూప్ సెకండ్ ఇయర్ లో కడెం అంకిత 993, శ్వేత 987, బైపిసి విభాగంలో జుక్లే పూజ 990,కురాతులైన్ 989, సిఇసి రెండో సంవత్సరం ఫెహా రుమేసియా 969, ఎంపీసీ మొదటి సంవత్సరం విభాగంలో చిక్కెళ్ళ పూజిత 467, నవమాన్ ఉద్దీన్ 466, అన్ను 465, ముజామిల్ 465, సాయి చరణ్ 465, పాండు 465, బైపీసీ మొదటి సంవత్సరం విభాగంలో సల్మాత టబస్సు 436, సిఇసి మొదటి సంవత్సరం విభాగంలో అమీనా బేగం 491 మార్కులు సాధించి కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల కళాశాల చైర్మన్ సూర్య ప్రకాష్, డైరెక్టర్ దుష్యంత్, ఉపాధ్యాయులు అభినందించారు.

బీసీనీ సీఎం చేస్తానని చెప్పిన ఏకైక పార్టీ బీజేపీ

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

అసెంబ్లీ ఎన్నికల్లో బీసీనీ ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన ఏకైక పార్టీ బీజేపీ అని బీజేపీ ఓబీసీమోర్చా జిల్లా అధ్యక్షుడు మహేష్ అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకర్గ బీజేపీ ఓబీసీమోర్చా సమ్మేళనం వర్ధన్నపేట మున్సిపాలిటీలో బీజేపీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దూరి రాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. దీనికి హాజరై, ఆయన మాట్లాడుతూ... కేంద్రప్రభుత్వం ఓబీసీకి అనేక పథకాలు ప్రవేశ పెట్టింది. వరంగల్లో నిర్వహించే ఓబీసీ సమ్మేళనానికి మండలంలోని ఓబీసీలు తరలిరావాలని ఆయన కోరారు. బీఆర్ఎస్లో, కాంగ్రెస్లో బీసీ ముఖ్యమంత్రి చేసే అవకాశం లేదని, అదే బీజేపీలో సామాన్య కార్యకర్త లకు సైతం ఉన్నత పదవులు కట్ట బెట్టిన ఘనత బీజేపీదే అన్నారు. విశ్వకర్మ యోజన పథకం ప్రవేశ పెట్టిన గోప్పనాయకుడు ప్రధాని మోదీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దూరి రాజు, బీజేపీ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు కోట సతీష్, బీజేపీ ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు రాయపురపు కుమారస్వామి, నాంపెల్లి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

విజేతలను అభినందించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు

జిజ్ఞాస పోటీలో ద్వితీయ స్థానాన్ని సాధించిన విద్యార్థులు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



వరంగల్ జిల్లా వర్ధన్నపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర విభాగంకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన జిజ్ఞాస పోటీలో ద్వితీయ స్థానాన్ని సాధించి, తమ సత్తా చాటారు. హైదరాబాద్లో ఈనెల మూడో తేదీలో నిర్వహించిన పోటీలో వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అసెస్మెంట్ ఆఫ్ వాటర్ క్వాలిటీ ఇన్ వర్ధన్నపేట లేక్ అనే అంశంపై రూపొందించిన స్టడీ ప్రాజెక్టును ఆ పోటీలో పీపీటీద్వారా ప్రదర్శించారు. వారు ద్వితీయ స్థానాన్ని గెలుచుకున్నారు. ఈ ప్రాజెక్టుకు మార్గదర్శకులుగా కళాశాల జంతుశాస్త్ర విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ కే.సంధ్యా వ్యవహరించారు. రాష్ట్రస్థాయి బహుమతిని గెలుచుకున్న విద్యార్థులను బుధవారం కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పోశయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు తమ అసాధారణ ప్రతిభతో రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతిని గెలుచుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ బహుమతి మిగతా విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో స్టడీ ప్రాజెక్ట్ మార్గదర్శకులు డాక్టర్ కే.సంధ్య, అధ్యాపకులు ఎం.సమత, బి.శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్, ఎన్.శ్రీనివాసరావు, డాక్టర్ బి.శ్వేత, డాక్టర్ సుధారాణి, డాక్టర్ ఎన్.శ్రీనివాస్, జోష్నా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జన జాతర సభకి భారీగా తరలిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

మాజీ జెడ్పిటిసి పాలకుర్తి సారంగపాణి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఏడో డివిజన్ నుండి కార్యకర్తలను భారీ ఎత్తున మాజీ జెడ్పిటిసి పాలకుర్తి సారంగపాణి ఆధ్వర్యంలో తరలించారు. ఈ సందర్భంగా సారంగ పాణి మాట్లాడుతూ... వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు బుధవారం మడికొండలోనీ ఓరుగల్లు జన జాతర సభకి వర్ధన్నపేట మున్సిపాలిటీ 7వ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి బయలుదేరామని అన్నారు. పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించడమే ధ్యేయంగా, కార్యకర్తలను భారీ ఎత్తున తరలించారు. కాంగ్రెస్ పార్టీ పాలనకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి ప్రజలు కాంగ్రెస్ లో చేరి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కొరకై అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడో డివిజన్ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గజమాలతో సిఎం రేవంత్ రెడ్డినీ సన్మానించిన వర్ధన్నపేట కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వరంగల్ మడికొండలో బుధవారం జరిగిన జనజాతర సభలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఉమ్మడి వరంగల్ జిల్లా డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించి, వరంగల్ లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కావ్య గెలుపుకోసం ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త సైనికునివలె కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కేసీఆర్ భయపడతడా?

మొదటి పేజీ తరువాయి)..

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ బస్సుయాత్ర బుధవారం నల్లగొండ జిల్లా నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా బుధవారం మిర్యాలగూడ, సూర్యాపేటలలో నిర్వహించిన రోడ్‌షోలలో కేసీఆర్ ప్రసంగించారు. "1956 నుంచి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీనే తెలంగాణకు శత్రువు. అప్పుడు తెలంగాణను ఆంధ్రప్రదేశ్‌లో కలిపి 58 ఏళ్లు గోస పెట్టింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 420 హామీలిచ్చి, బోగస్ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది. ఇచ్చిన హ్రామీలన్నీ ఎగబెట్టింది. మళ్లీ లోక్‌సభ ఎన్నికల కోసం ప్రజల ముందుకు వచ్చి ఒట్లు వేస్తూ మోసం చేయాలని చూస్తోంది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచుతాం. హామీలు అమలు చేయించగలుగుతాం. ఆ బాధ్యత నాదే. ప్రజలిచ్చే బలంతోనే పోరాటం చేయగలుతాం. అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుంది. కరెంటు సరిగ్గా వస్తుంది. హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజలకు, కాంగ్రెస్‌కు మధ్య పంచాయితీ వచ్చింది. ఆ పంచాయితీకి ప్రజల తరఫున పెద్ద మనిషిగా నేనుంటా.

రైతులకు అన్యాయం : జీవితాన్ని పణంగా పెట్టి, ఆమరణ దీక్ష చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ఒక్కో మెట్టు కట్టుకొంటూ రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేసుకున్నామో ప్రజలకు తెలుసు. అలాంటి రాష్ట్రంలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. మేం రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశంతో దేశంలోనే మొదటిసారిగా ఏటా 15, 16 వేల కోట్ల రూపాయల రైతు బంధు ఇచ్చాం. ఇప్పుడు రైతుబంధు ఐదు ఎకరాలకేసంటూ ఎగబెడుతున్నారు. ఎందుకిలా? రైతులకు ఇవ్వడానికి మీకేం బాధ.

తులం బంగారం ఏమైంది? : మా హయాంలో రూ.200 పెన్షన్‌ను రూ.2 వేలు చేసుకున్నాం. దళిత బిడ్డలను లక్షాధికారులను చేసేందుకు దళితబంధు అమలు చేశాం. పేదబిడ్డలకు పెళ్లి చేయాలని రూ.లక్ష ఇచ్చేలా కల్యాణలక్ష్మి పెట్టాం. కాంగ్రెస్ వాళ్లు అదనంగా తులం బంగారం ఇస్తామన్నారు. ఇంతవరకు ఇవ్వలేదు, ఇవ్వరు కూడా. మహాలక్ష్మి పేరుతో ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదు? పెన్షన్లను రూ.4వేలకు పెంచుతామన్న హామీ ఏమైంది? నిరుద్యోగులకు రూ.4 వేల భృతి ఏమైంది?"అని కేసీఆర్ నిలదీశారు.

అమ్మాయిలదే హవా..

పరీక్షలు రాస్తే, 1,22,071 (51.50 శాతం) మంది పాసయ్యారు. అంటే అబ్బాయిల కంటే అమ్మాయిలు 16.85 శాతం మంది అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో 4,30,413 మంది పరీక్షలు రాస్తే, 2,62,829 (61.06 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 2,17,716 మంది అమ్మాయిలు పరీక్షలకు హాజరుకాగా, 1,49,331 (68.59 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. 2,12,697 మంది అబ్బాయిలు పరీక్షలు రాయగా, 1,13,498 (53.36 శాతం) మంది పాసయ్యారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఒకేషనల్ విభాగంలో 48,310 మంది పరీక్ష రాస్తే, 24,432 (50.57 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 23,966 మంది అమ్మాయిలు పరీక్షలు రాయగా, 15,859 (66.17 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. 24,344 మంది అబ్బాయిలు పరీక్షలు రాస్తే, 8,573 (35.21 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 5,02,280 మంది పరీక్షలకు హాజరుకాగా, 3,22,432 (64.19 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066